


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

శనివారం 29 నవంబరు 2025

పేజీలు 8


## సమస్యల పరిష్కారానికి
# చర్యలు తీసుకుంటాం

- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా
- రైతన్న మీ కోసం కార్యక్రమంలో రైతులకు అవగాహన



రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి గనియా

**దొర్నిపాడుమేజర్,న్యూస్:** మండల పరిధిలోని గుండుపాపల గ్రామం లో శుక్రవారం నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 24 నుంచి 29వరకు నిర్వహిస్తున్న రైతన్న మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో కలిసి రైతుల ఇంటి వద్దకు వెళ్లి వారి సమస్యలు అవసరాలను అడిగి తెలుసుకున్నారు.

మిగతా 2లో



రైస్‌మిల్లులో నిల్వ ఉంచిన ధాన్యం బస్తాలు

## వరికోత పనుల్లో

**హొళగుంద,మేజర్‌న్యూస్:** తుంగభద్ర దిగువ కాలువ కింద సాగు చేసిన వరి పంటలను యంత్రాలతో కోయిస్తు రైతన్నలు బిజీబిజీగా మారారు.మండల రైతులు వ్యవసాయం మీద ఆధారం పడి వివిధ పంటలను సాగు చేస్తారు.ఈ సారీ ప్రకృతి వైపరిత్యా కారణంగా అధిక వర్షాలతో వాతావరం మార్పు కావడంతో సాగులో ఉన్న వరి పంటలు కంకి దశలో ఉన్నప్పుడు పంటలకు మెడ విరుపు తెగుళ్ళుఆశించాయి.ఆ కారణంగా పంటల దిగుబడి తగ్గిపోవడంతో రైతులు నిరాశకు గురైయ్యారు.పంటల సాగు కోసం వేలాది రూపాయిలన ఖర్చులు పెట్టినప్పటికి దిగుబడి వచ్చే సరికి వరి ధాన్యాన్ని చూసిన రైతులు దిగాలు పడ్డారు.ఆరుగాలంకష్టపడి



ధాన్యంను ఆరవేసిన దృశ్యం

చమట్రోర్చి పంటలను సాగు చేస్తే మాకు నష్టాలే మిగుతాయనిరైతులు వాపోయారు. ఆదే పరిస్థితి ఈ సారీ కూడా ఎదురైయిందని అన్నారు.

మిగతా 2లో

# రైతన్నలు బిజీబిజీ

- తగ్గిన దిగుబడి..గిట్టుబాటు ధరలేక రైతులు ఆందోళన



వరి పంటను కోస్తున్న యంత్రాలు

# ప్రజా సమస్యలను గడువులోగా నాణ్యతగా పరిష్కరించాలి

- ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవు..
- కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్.ఏ.సిరి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను అధికారులు నిర్ణీత గడువులోపు, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుండి రెవెన్యూ అంశాలపై ఆర్డీఓలు, మండల తహశీల్దార్లు, సర్వేయర్ల తో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ ఎస్‌లో ఎక్కువగా రెవెన్యూ, సర్వేకు సంబంధించిన అర్జీలు వస్తున్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్ టూ వ్యూలో అర్జీలు పెండింగ్‌లో లేకుండా చూడాలని చెప్పినా, ఇప్పటికీ మండల సర్వేయర్ లాగిన్లలో వెల్దుర్తి, సి బెళగల్, కల్లూరు, ఎమ్మిగనూరు తహశీల్దార్ల వద్ద

మిగతా 2లో



కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

## కర్నూలు మార్కెట్‌యార్డును
# ఆకస్మిక తనిఖీ చేసిన జేసీ



2లో

యార్డు కార్యదర్శితో మాట్లాడుతున్న జెసి నూరుల్ కమర్

# బనగానపల్లె కొత్త రెవెన్యూ డివిజన్‌గా గెజిట్ విడుదల



జిల్లా కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** బనగానపల్లెను నూతన రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే వాటిని 30 రోజుల లోపు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి లిఖితపూర్వకంగా సమర్పించాలని ఆమె సూచించారు.గెజిట్ నోటిఫికేషన్‌ను అన్ని గ్రామ సచివాలయాలు, మండల కార్యాలయాలు,రెవెన్యూ డివిజన్ కేంద్రాలలో

మిగతా 2లో

# తడి-పొడి చెత్త వేర్వేరు చేసి ఇవ్వండి

- కర్నూలు మున్సిపల్ కమీషనర్ పి.విశ్వనాథ్

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :** నగర ప్రజలు తమ గృహాలు, వ్యాపార, వాణిజ్య సముదాయాల్లో వెలువడే వ్యర్థాల్లో తడి-పొడి చెత్త వేర్వేరు చేసి నగరపాలక సిబ్బందికి ఇవ్వాలని నగరపాలక సంస్థ కమీషనర్ పి విశ్వనాథ్ సూచించారు. శుక్రవారం గార్గేయపురండంప్‌యార్డును ఆయన సందర్శించారు. యంత్రాలు, వర్మికంపోస్టు పిట్స్, కంపోస్టు తయారీ యూనిట్, కుక్కల సంతాన నియంత్రణ కేంద్రం, చెత్త వర్గీకరణ ప్రాంతాలను ఆయన పరిశీలించారు. అలాగే నెహ్రూ రోడ్డున బిటి రహదారి నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించారు.

మిగతా 2లో



డంప్‌యార్డును పరిశీలిస్తున్న కమీషనర్

# వరికోత పనుల్లో రైతన్నలు బిజీ బిజీ

(మొదటి పేజీ తరువాయి)

నారు మళ్ళు మొదలుకుని వరి ధాన్యం ఇంటికి వచ్చే వరకు ఎకరాని కి రూ.45 వేల వరకు ఖర్చులు పెట్టుబడి పెడుతున్నట్లు రైతులు చెప్పారు.కూలి రేట్లు,యంత్రాలతో వరి పంటను కోసే పనులకు అధికంగా ఖర్చులు పెడుతున్నమన్నారు.పంటలకు రసాయానిక ఎరువులు,రసాయనిక మందులను అధిక ధరలకు కొని ఎక్కువ మోతాదులో వేసినా దిగుబడి మాత్రం అంతంతా మాత్రమే అని రైతులు వాపోతున్నారు.కొతల ద్వార వచ్చిన వరి ధాన్యాంకు కనీస మద్దతు ధరను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించడంలో పూర్తిగా విఫలమవుతున్నట్లు రైతులు విమర్శిస్తున్నారు.ఎరువులు,రసాయనిక మందులను మాత్రం విపరీతంగా పెంచుతున్నారని రైతులు పండించిన వరి ధాన్యంకు మాత్రం మద్దతు ధరలను కల్పించడం లేదన్నారు.వచ్చిన ధాన్యంను విక్రయించడానికి మార్కెట్ లేదు. దళారీలకు,లేదా కర్ణాటక శిరుగుప్ప ప్రాంతాలో ఉన్న మిల్లర్లకు విక్రయించే పరిస్థితి రైతన్నలకు ఎదురైయింది.ధాన్యంను చూసి దళారీలు తమకు నచ్చితే..వారి అడిగిన రేట్లకు ధాన్యంను విక్రయిం చే పరిస్థితి ఇక్కడ దాపరించింది.పండించిన ధాన్యంకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం చెబుతుంది.కానీ మం డలంలో కొనగోలు కేంద్రాలు ఎక్కడ ఉన్నాయో తెలియదని రైతులు తెలిపారు.ఇప్పటికైనా కేంద్రా రాష్ట్ర ప్రభుత్వాలు,ప్రభుత్వాధికారులు స్పందించి వరి ధాన్యంకు గిట్టుబాట ధరలను కల్పించి రైతులను ఆదుకోవాలని వరి రైతులు కోరుతున్నారు.

# సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ , పి.ఎం కిసాన్ వంటి పథకాల లబ్ధి అందుతున్న విధానంపై రైతులు వెంకటేశ్వర్లు, చిన్న దస్తగిరిలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్పందించిన రైతులు మొదటి విడతలో అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.5వేలు, పి.ఎం కిసాన్ కింద రూ.2వేలు రెండవ విడతలో మరోసారి అన్నదాత సుభవ పథకం కింద రూ.5వేలు, పి.ఎం కిసాన్ కిందరూ.2వేలు కలిపి మొత్తం రూ.14000 తమ వ్యక్తగత బ్యాంకు ఖాతాలో జమ అయ్యాయని కలెక్టర్ వివరించారు. ఇంకా రైతులకు ఎలాంటి మద్దతు అవసరమో తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. వ్యవసాయ మరియు ఉద్యానశాఖల ద్వార లభించే అవకాశాలు ఆధునిక వ్యవసాయ పద్ధతులు ప్రకృతి వ్యవసాయం, ఎరువుల వినియోగం ప్రత్యేకంగా యూరియా సరైన విధానంపై కలెక్టర్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజకుమారి గనియా,


రైతన్న మీ కోసం కార్యక్రమంలో రైతుల ఇంటి దగ్గరికి వెలుతున్న కలెక్టర్

కోవెలకుంట్ల వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్. సుధాకర్, దొర్నిపాడు మండల వ్యవసాయ అధికారిని ప్రమీళ, తహశీల్దార్ సుభద్ర, ఎంపిడిఓ సావిత్రి, గుండుపాపల గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది, పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస రెడ్డి, సచివాలయ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

# తడి-పొడి చెత్త వేర్వేరు చేసి ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)


వర్మీ కంపోస్ట్‌ను పరిశీలిస్తున్న కమీషనర్ విశ్వనాథ్

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనకాలకు ఆహారం, శుభ్రత, వాతావరణం తగ్గట్టు పరిసరాలు వంటి చర్యల్లో నిర్లక్ష్యం చేయొద్దని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. డంప్ యార్డుకు చేరుతున్న చెత్తలో పెద్ద మొత్తంలో మిశ్రమ వ్యర్థాలు ఉండడం కారణంగా రీసైక్లింగ్ వ్యవస్థపై భారం పెరుగుతోందని పేర్కొన్నారు. సెగ్రిగేషన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించి డంప్ యార్డుకు వెళ్లే చెత్తను పూర్తి స్థాయిలో తగ్గించాలన్నారు. గృహాల దగ్గరే చెత్త వేరు చేయడం ద్వారా డంప్ యార్డులపై ఒత్తిడి తగ్గి, రీసైక్లింగ్ సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ప్రమాదకరమైన వీధి శునకాలను గార్గేయపురం డంప్ యార్డుకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ శివప్రసాద్, డిఈఈ క్రిష్ణలత, వెటర్నరీ డాక్టర్ మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి

**కర్నూలు జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు సాయిఉదయ్**

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** వెల్దుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా అధ్యక్షులు సాయిఉదయ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సాయి ఉదయ్ మాట్లాడుతూ వెల్దుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని, మండలంలోని విద్యార్థులు ఉన్నత చదువులను అభ్యసించేందుకు కర్నూలు నగరానికి, డోన్ నియోజక వర్గ కేంద్రానికి వెళ్లి చదువుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులు దూర ప్రయాణం చేసి చదువుకోవడం వల్ల జరిగే ప్రమాదాలతో తల్లిదండ్రులు నష్టపోతారన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఉంచుకొని వెల్దుర్తిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడం ద్వారా ఎంతో మంది విద్యార్థులు పై చదువులు చదివేందుకు ఎంతో ఆస్కారం ఉంటుందన్నారు. సిఐటియు మండల నాయకులు రాజు, ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు ధోని, కేశవ, ప్రవీణ్, మనోజ్ పాల్గొన్నారు.

# హోంటూ వర్క్‌తో యువతకు ఉపాధి

**నువ్వాభూప హెల్త్ ఇన్సూరెన్స్**

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** హోంటూ వర్క్‌తో యువతకు ఉపాధి కల్పించుకోవడం జరుగుతుందని శ్రీగిరి గోవర్ధన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం మాజీ ఎంపిపి ఎల్.ఈ.జ్ఞానేశ్వ ర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆయన స్వగృహంలో నువ్వాభూప హెల్త్ ఇన్సూరెన్స్‌పై యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నువ్వాభూప హెల్త్ ఇన్సూరెన్స్ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ ఎస్.సహనాజ్ మాట్లాడుతూ యువతకు ఇన్సూరెన్స్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఇన్సూరెన్స్ కంపెనీలో చేరేందుకు



ప్రతి ఒక్కరు రూ.500లు సభ్యత్వం నమోదు చేసుకుంటే కంపెనీ కోడ్ వస్తుందన్నారు. హోమ్ టూ వర్క్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ఉపాధి కల్పించుకొని ఇన్సూరెన్స్ పొంది ధీమాగా జీవించాలన్నారు.

## ప్రజా సమస్యలను గడువులోగా నాణ్యతగా పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

అర్జీలు రోజుల తరబడి పెండింగ్‌లో ఉన్న విషయాన్ని కలెక్టర్ ప్రశ్నించారు. లాగిన్‌లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూస్తూ, వాటిని ఏ విధంగా పరిష్కరించాలనే దానిపై స్పష్టమైన ప్రణాళిక ఉండాలన్నారు. గడువు ఉన్నప్పటికీ ఆఖరి నిమిషం వరకు పెండింగ్‌లో ఉంచడం వల్ల హడావుడిగా పరిష్కరించాల్సి వస్తుందని, దానివల్ల మళ్లీ ఆ అర్జీలు తిరిగి వచ్చే (రీఓపెన్) అవకాశం ఉంటుందని కలెక్టర్ హెచ్చరించారు. మీసేవ, పిజిఆర్ఎస్ ద్వారా వచ్చిన 22ఎ మార్పులకు సంబంధించిన దరఖాస్తులను త్వరగా పరిశీలించి పంపాలని ఆదేశించారు. సర్వేయర్లు సర్వే చేయడానికి డబ్బులు వసూలు చేస్తున్నారని, వీఆర్ఓలు కూడా ఆర్ఓఆర్‌కు సంబంధించి డబ్బులు తీసుకుంటున్నారనే ఫిర్యాదులు ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా వస్తున్నా యని కలెక్టర్ తెలిపారు. ఈ విధంగా అవినీతి ఫిర్యాదులు మరలా వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు తమ పనితీరును మెరుగుపరచుకుని ఇలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. జాయింట్ ఎల్పీం, అలియనేషన్, కోర్ట్ కేసులకు సంబంధించిన అంశాలపైన కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ సి వెంకట నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు మార్కెట్ యార్డును ఆకస్మీక తనిఖీ చేసిన జేసీ

**కర్నూలు జడ్పి, మేజర్‌న్యూస్ :** కర్నూలు మార్కెట్ యార్డును జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మార్కెట్ యార్డు ప్రాంగణం, రైతు సోదరులకు భోజనం పెట్టే డైనింగ్ హాల్, వాష్ రూంలు, మినరల్ వాటర్ ప్లాంట్లు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. మార్కెట్‌యార్డును శుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతిరోజు చెత్తను తొలగించాలని, రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని జెసి మార్కెట్ యార్డు కార్యదర్శి జయలక్ష్మిని ఆదేశించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు సిబ్బంది పాల్గొన్నారు.

## బనగానపల్లె కొత్త రెవెన్యూ డివిజన్‌గా గెజిట్ విడుదల

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** బనగానపల్లెను నూతన రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే వాటిని 30 రోజుల లోపు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి లిఖితపూర్వకంగా సమర్పించాలని ఆమె సూచించారు. గెజిట్ నోటిఫికేషన్‌ను అన్ని గ్రామ సచివాలయాలు, మండల కార్యాలయాలు, రెవెన్యూ డివిజన్ కేంద్రాలలో ప్రచురించేందుకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభు త్వం ఈ నోటిఫికేషన్‌ను తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో విడుదల చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

## బాల్యవివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** తల్లి దండ్రులు బాల్యవివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సిఐ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం మమత నగర్‌లోని భాష్యం స్కూల్‌లో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు సిఐ విజయలక్ష్మి ఆధ్వర్యంలో బాలికలు, మహిళ రక్షణకు శక్తి యాప్ ఏ విధంగా ఉపయోగపడుతుందో


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న శక్తి టీం సభ్యులు

అవగాహన కల్పించారు. ముందుగా బాల్యవివాహాలకు వ్యతిరేకంగా విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా శక్తి టీం సభ్యులు హెచ్‌సి ఎస్ఎం బాష, పిసి బి చిన్న రాజులు మాట్లాడుతూ మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బాలికలు, మహిళలు ఆపద సమయంలో 112, 181, 1098, 1930లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్ర మంలో భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ కుసుమ, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

### డిసెంబర్ 4 నుండి అవధూత ధరణి సీతారామస్వామి ఆరాధన మహోత్సవాలు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మండలంలోని ఎస్ లింగం దిన్నె గ్రామంలో వెలసిన అవధూత శ్రీ ధరణి సీతారామస్వామి వారి ఆరాధన మహోత్సవాలు డిసెంబర్ 4 నుండి ప్రారంభం కానున్నాయి. నాలుగున గురువారం దత్తాత్రేయ జయంతి, ఉదయం ఆలయ శుద్ధి, గణపతి పూజ, స్వస్తి వాచకము, కలశ స్థాపన, దత్త హోమం, పూర్ణాహుతి, గోపూజ కార్యక్రమాలు జరుగుతాయని అలాగే మేడి చెట్టు కింద గురుదత్త గ్రంథ పారాయణం చేసుకోవచ్చని నిర్వాహకులు ధరణి కాత్యాయనమ్మ తెలిపారు. డిసెంబర్ 5న శు క్రవారం స్వామివారి గృహం నందు యోగ బెత్తము నకు మరియు పాదుకలకు పూజా కార్యక్రమాలు ఉంటాయని డిసెంబర్ 6న శనివారం అవధూత ధరణి సీతారామస్వామి ఆరాధనా మహోత్సవం, గురుదేవుని పాదుకలు, యోగ బెత్తము ఇంటి నుండి మఠానికి మంగళ వాయిద్యాలతో తీసుకొని వచ్చుట, పొంగలి కార్యక్రమం మహా నివేదన, హారతి కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఆరాధనా మహోత్సవాలను జయప్రదం చేయాలని ఆమె కోరారు.

# విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించండి

**-ట్రాన్స్కో ఎస్ ఈ ఆపరేషన్స్ సుధాకర్**

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** వినియోగదారులు విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించి సంస్థకు సహకరించాలని ఎస్ సి ఆపరేషన్స్ సుధాకర్ అన్నారు. ఆళ్లగడ్డ విద్యుత్ డి ఈ ఈ కార్యాల యాన్ని ఎస్ఈ సుధాకర్ శుక్రవారం ఆకస్మికం గా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది పనితీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన డిఈఈ శ్రీనివాసులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. విద్యుత్తు సిబ్బంది కూడా వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు సేవలు అందిస్తే వినియోగదారులు విద్యుత్ శాఖకు కూడా సహకరిస్తారని విద్యుత్తు సిబ్బందికి సూచించారు.


మాట్లాడుతున్న విద్యుత్తు ఎస్ ఈ సుధాకర్

# రైతుల బలోపేతం కోసం "రైతన్న మీకోసం..మార్కెట్ యార్డ్ చైర్మెన్ వీరం ప్రసాద్ రెడ్డి

**మిడుతూరు మేజర్‌న్యూస్ :**మండల పరిధిలోని మాసాపేట గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమానికి నందికొట్కూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి మండల టిడిపి కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి హాజరయ్యారు. రైతును ఆర్థికంగా బలోపేతం చేసే చర్యల్లో భాగంగా "రైతన్న మీకోసం" కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని మార్కెట్ యార్డ్ చైర్మన్ తెలిపారు. శుక్రవారం మండలం మాసాపేటగ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ఏవో పీరు నాయక్ నిర్వహించారు. మాసాపేట గ్రామంలో కమతం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలోరైతులకు మేలు చేకూర్చేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు పంచ సూత్రాలను తీసుకురావడంతో రైతులను ఎంతో ఉత్సాహపరిచింది. అనిఅన్నారుఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి వారు మాట్లాడుతూ%" % రైతన్న మీకోసం కార్యక్రమం ద్వారా ప్రతి రైతు ఇంటికే అధికారులు వెళ్లి సేంద్రియ విధానాలు, అగ్రిటెక్, శాస్త్రీయ సాగు పద్ధతులు వివరించనున్నట్లు చెప్పారు. రైతుల సూచనలు, వాతావరణ హెచ్చరికలు, పంట రక్షణ సమాచారం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా రైతు యాప్ రూపొందించిందని తెలిపారు.పంట వేయడం నుంచి కోత వరకు అవసరమైన సమాచారమంతా ఈ యాప్‌లో లభిస్తుందని, రైతులు తప్పనిసరిగా వినియో


మాసాపేట గ్రామంలో పాల్గొన్న నాయకులు

గించాలన్నారు. వ్యవసాయయాంత్రీకరణలో భాగంగా డ్రోన్ సేవలు అందుబాటులోఉన్నాయని,ఇవి ఖర్చునుతగ్గించి,పిచికారీ ప్రభావాన్ని పెంచుతాయని వివరించారు.జిల్లాలో వ్యవసాయం పాటు ఆక్వా రంగం కూడా బలంగా అభివృద్ధి చెందుతుందని, ఇది విదేశీ మారకద్రవ్య ఆర్జనకు దోహదం చేస్తోందని చెప్పారు. అనంతరం రైతుల ఇళ్లకు వెళ్లి "రైతన్న మీకోసం %-% రైతు సేవలో మన మంచి ప్రభుత్వం" కరపత్రాలను పంపిణీ చేశారు. మండల టిడిపి కన్వీనర్ కాత రమేష్ రెడ్డి కమతం వీరారెడ్డి, ఎంపీడీవో దశరథ రామయ్య ఎమ్మార్వో శ్రీనివాసులు వ్యవసాయ శాఖ సిబ్బంది ఇతర శాఖల అధికారులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 2న ఉపాధ్యాయుల క్రీడలు

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్‌ః** కొలిమిగుండ్ల జిల్లా పరిషత్ హైస్కూల్ నందు డిసెంబర్ 2న ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ క్రీడల్లో పాల్గొనే ఉపాధ్యాయులు ఉదయం 9గంటలకు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు హాజరు కావాలని మండల విద్యాధికారి అబ్దుల్ కలాం తెలిపారు. అలాగే శుక్రవారంనాడు జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండును రాంకో సిమెంట్ వారి సహకారంతో క్రీడా మైదానాన్ని లెవెల్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయుడు చల్లా కొండప్ప రాంకో యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ పిఈటి నాగరాణి, ఎం.ఆర్.సి సిబ్బంది కాంతారావు, పాఠశాల ఉపాధ్యాయులు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.


పనులను పర్యవేక్షిస్తున్న రాంకో పరిశ్రమ యాజమాన్యం

# వలసల గ్రామంలో రైతన్న మీ కోసం..

### వాల్మీకి కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వలసల రామకృష్ణ


రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్‌ః** అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం ద్వారా 2వ విడత నిధులు రూ.7వేలు లబ్దిపొందిన వలసల గ్రామంలోని రైతుల గృహాల దగ్గరకు శుక్రవారం వ్యవసాయ అధికారులైన మండల హార్టికల్చర్ అధికారిణీ కళ్యాణి, ఏఈఓ మధు, గ్రామ వ్యవసాయ అధికారి అరుణ్, విఆర్ఓ తిమ్మప్పలతో పాటు గ్రామ తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జ్ ఎం.సుధాకర్, గ్రామ నాయకులు హరిజన లక్ష్మన్న, తలారి రమణ, బూత్ ఇంచార్జ్ రామకృష్ణ, అసిస్టెంట్ ఇంచార్జ్ శ్రీనివాసులు తదితరులతో కలిసి ఇంటింటి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వాల్మీకి రాష్ట్ర డైరెక్టర్ వలసల రామకృష్ణ, హార్టికల్చర్ అధికారి కళ్యాణిలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు అనేక కార్యక్రమాలను చేస్తుందన్నారు. అందులో భాగంగా రూ.20వేలు పెట్టుబడి సహాయం కింద 47లక్షల మంది రైతులకు రెండు విడతలుగా రూ.14వేలు ఇవ్వడమైదన్నారు. మిగిలిన 6 వేలను 3వ విడత మంజూరు చేస్తారన్నారు. కావున నారా చంద్రబాబునాయుడు రైతులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తున్నారని తెలిపారు. రైతుల బాగు కోసం పంచ సూత్రాలను అమలు చేస్తుందని, ప్రకృతి విపత్తుల ద్వారా రైతులు నష్టపోయినప్పటికీ ఎవ్వరు అధైర్యపడొద్దని, మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఓటర్ జాబితా సర్వే

### మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ వైయస్ఆర్ రఫి

**డోన్, మేజర్‌న్యూస్‌ః** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మాజీ ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని 7వ వార్డు నందు ఓటర్ జాబితా సర్వేను పగడ్బందీగా చేపడుతున్నట్లు మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ వైయస్ఆర్ రఫీ పేర్కొన్నారు. అందులో భాగంగా 7వ వార్డు నందు ఓటర్ జాబితాను ఇంటింటికి తిరుగుతూ పరిశీలించామని కోఆప్షన్ మెంబర్ వైయస్ఆర్ రఫి తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు వైకాపా నాయకులు రహమతుల్లా, సుధాకర్, మధుశంకర్, సిద్ద, కాశీ, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఓటర్ జాబితాను పరిశీలిస్తున్న వైయస్ఆర్ రఫి, వార్డు నాయకులు

# ఖాళీలను భర్తీ చేయడానికే సంఘటన్ శ్రీజన్ అభియాన్

### – ఏఐసిసి, పిసిసి సంయుక్త పరిశీలకులు యోగేష్


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** కొన్ని జిల్లాల అధ్యక్ష పదవులు ఖాళీలను భర్తీ చేయడానికి సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమం చేపట్టామని ఏఐసిసి, పిసిసి సంయుక్త పరిశీలకులు యోగేష్ పేర్కొన్నారు.శుక్రవారం సనాఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత సంవత్సరం నుండి రాష్ట్రంలోని కొన్ని జిల్లాల అధ్యక్ష, పదవుల ఖాళీలు ఉండడంతో, వాటిని భర్తీ చేయడానికి ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. జిల్లా అధ్యక్షుల ఎంపిక, నియోజకవర్గ ఇంచార్జీలను నియమిస్తుందన్నారు. అనంతరం కాంగ్రె స్ పార్టీకి సంబంధించిన కార్యకర్తలచేత ప్రతి ఒక్కరి అభిప్రాయ సేకరణలు తీసుకున్నారు. క్రియాశీలకంగా వ్యవహరించిన నాయకులు దీలిప్‌డోకా, మారుతిరావు, సాయినాథ్, వీరేష్, శ్రీనిత్, మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమరిలో జ్యోతిరావు పూలే వర్ధంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ బీసీ సెల్ పర్సన్ చల్లా నాగరాజు ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సల్లా నాగరాజు మాట్లాడుతూ అంటరానితనం మరియు కుల వ్యవస్థ నిర్మూలన మరియు మహిళలు మరియు అణగారిన కుల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషి ఉన్నాయి.



ఆయన మరియు ఆయన భార్య సావిత్రి బాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. పూలే 1848లో పూణే లోని తాత్యాసాహెబ్ భిడే నివాసం లేదా భిడేవాడలో బాలికల కోసం తన మొదటి పాఠశాలను ప్రారంభించారు. ఆయన తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు పొందేందుకు సత్యశోధక్ సమాజ్ (సత్య అన్వేషకుల సంఘం)ను స్థాపించారు. అన్ని మతాలు మరియు కులాల ప్రజలు ఈ సంఘంలో భాగం కావచ్చు, ఇది అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసింది అని అన్నారు ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నర్సింహుడు బీసీ సంఘం నాయకులు టైలర్ భాష వీరయ్య టిడిపి నాయకులు వీరం రెడ్డి భాస్కర్ రెడ్డి బషీర్ పట్టణ ఉపాధ్యక్షులు కామిశెట్టి రమేష్ బాల దస్తగిరి కాశినేని ఓబులేసు మహీంద్రా చారి శంకరాచారి పాల్గొన్నారు.

# వైసీపీ నుండి టీడీపీలో చేరిక

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు బోయ కోసిగి హనుమంతు, కోసిగి రోగప్ప, శివ, యాగంటి పాలప్పలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నట్లు మండల అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం టీడీపీ ఇంచార్జీ సోదరుడు మంచాల సొసైటీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు టీడీపీలో చేరిన వారికి కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు.వారు మాట్లాడుతూ, సంక్షేమ పథకాలు కేవలం టీడీపీతోనే సాధ్యమని, మంత్రాలయం నియోజకవర్గ అభివృద్ధి రాఘవేంద్రరెడ్డితోనే సాధ్యమని తెలియజేశారు. అనంతరం టీడీపీలో చేరిన వారు మాట్లాడుతూ, వైసీపీలో తగిన గుర్తింపు ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో రచ్చుమర్రి గ్రామానికి చెందిన హుసేని, మూలింటి వెంకటేష్, బంద్రాళ్ల నరసింహులు, పొలి శివ, లింగమయ్య, మజ్జిగ వీరేష్, నారాయణ, పాల్గొన్నారు.



టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ నాయకులు

# జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న న్యాయమూర్తి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** డిసెంబర్ 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవం తం చేయాలని జిల్లా 5వ అదనపు న్యాయమూర్తి అమ్మన్న రాజా, సీనియర్, జూనియర్ సివిల్ జడ్జీలు శైలజ, భాస్కర్ లు అన్నారు. శుక్రవారం ఏపీపీలు, పోలీసు అధికారులతో న్యాయమూర్తులు సమీక్ష నిర్వహించారు. జిల్లా ఐదవ అదనపు న్యాయమూర్తి అమ్మన్న రాజా మాట్లాడుతూ ఏదేని పెండింగ్ లో ఉన్న క్రిమినల్ తగాదాల విషయంలో కక్షిదారులకు మధ్యవర్తిత్వం ద్వారా కానీ ఇరు పార్టీల నిర్ణయం ప్రకారం రాజు కావచ్చు అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి శైలజ మాట్లాడుతూ లోక్ అదాల శైలజ మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా అప్పీలు లేని తీర్పు పొందవచ్చు అన్నారు. జూనియర్ సివిల్ జడ్జి భాస్కర్ మాట్లాడుతూ పోలీసులు కేసుల పరిష్కారంలో కక్షిదారులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీపీలు శివప్రసాదరావు, సుబ్బయ్య, ఏ జి పి బాల గురివి రెడ్డి, డి.ఎస్.పి ప్రమోద్ కుమార్, సీఐలు యుగంధర్, దస్తగిరి బాబులు, ఎస్సైలు పాల్గొన్నారు.

### తక్కువ పెట్టుబడితో

# అధిక దిగుబడి సాధించాలి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయ అధికారి జీరా గణేష్ రైతులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని వగరూరు, తిమ్మాపురం గ్రామాల్లో ఐ.యాన్.డి.జిఏపి పొలంబడి ఖరీఫ్ 2025-26 వరి పంట నందు పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. పంటలో తెగుళ్లు, నివారణ గురించి తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలోభాగంగా, వరిపంట కోత ప్రయోగం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ తిరుమలరెడ్డి, పర్యవేక్షణ అధికారి రాధా శేఖర్, ఎఫ్‌పిఓ గోపినాథ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కుష్ఠు వ్యాధి నిర్మూలనకు ఇంటింటా సర్వే

**మేజర్ న్యూస్ - చాగలమర్రి :** జిల్లాలో నవంబర్ 17 నుండి 30వ తేదీ వరకు ఇంటింటా కుష్టు వ్యాధి సర్వే చేపట్టినట్లు జిల్లా కుష్టు నిర్ధారణ అధికారి తేజస్వినీ తెలియజేసారు. శుక్రవారం మండలం లోని నేలంపాడు గ్రామంలో ఇంటింటా కుష్టు వ్యాధి సర్వే కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి సర్వే గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు . అనంతరం చాగలమర్రి పట్టణంలోని పిహెచ్‌సీని తనిఖీ చేసి సర్వే వివరాలను వైద్యాధికారి అంజలిని అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి శ్రీకాంత్,ఏఎన్ఎం హైమావతి,ఆశ విజయమ్మ పాల్గొన్నారు.


సర్వే వివరాలను అడిగి తెలుసుకుంటున్న జిల్లా అధికారి

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం - ఎమ్మెల్యే కోట్ల



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం బేతంచర్ల మండలంలోని ముద్దవరం గ్రామంలో "రైతన్న మీ కోసం – రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేరైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, పంటలకు సంబంధించిన సమస్యలు ఎరువుల సరఫరా విత్తనాల లభ్యత,నీటి సమస్య పంట నష్టం పరిహారం, మార్కెట్ ధరలు వంటి అంశాలపై చర్చించారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రైతులకు అవసరమైన పరికరాలు, సహాయాలు సమయానుసారంగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థినీ గాయత్రికి ఘన సన్మానం

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ విలువలు తెలియజేయడానికి మాక్ అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించిన సంగతి ప్రజలకు తెలిసిందే. అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో వెల్దుర్తి అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినీ మహిళా శిశు సంక్షేమశాఖ అధికారిణిగా గాయత్రి ప్రసంగించినటువంటి ప్రసంగాన్ని మంత్రముగ్దులైన మాజీ ఎంపిపి జ్ఞానేశ్వర్‌గౌడ్ శుక్రవారం విద్యార్థినీ గాయత్రీని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ మాక్ అసెంబ్లీ నిర్వహించడం నిజంగా ప్రశంసనీయమన్నారు. ఇది విద్యార్థులకు ప్రభుత్వ వ్యవస్థ, శాసనసభ పని విధానం, నిర్ణయాలు ఎలా తీసుకుంటారో ప్రత్యక్షంగా అర్థమయ్యే అద్భుతమైన అవకాశమని, ఇలాంటి కార్యక్రమాలు యువతలో ప్రజాస్వామ్యంపై అవగాహన పెంచి నాయకత్వ లక్షణాలు, ప్రసంగ నైపుణ్యాలు, అభివృద్ధి చేస్తాయన్నారు. భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడానికి ఈ ప్రయత్నం ఎంతో ముఖ్యమైనది ఈ అవకాశం కల్పించిన విద్యాశాఖమంత్రి లోకేష్‌కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం విద్యార్థిని గాయత్రికి శాలువా కప్పి గాయత్రికి ధైర్యంగా ముందుకు వెళ్ళాలని భగవద్గీత, కొంత నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసూన, వారి సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థినీ గాయత్రిని సన్మానించిన మాజీ ఎంపిపి ఎల్‌ఈ.జ్ఞానేశ్వర్‌గౌడ్

# వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ


ప్రత్యేక అలంకారంలో అయ్యప్ప స్వామి మందిరం పూజలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రం పరిధిలో అయ్యప్ప స్వామి పడిపూజను అత్యంత వైభవంగా నిర్వహించారు. శుక్రవారం అయ్యప్ప స్వామి మందిరాన్ని అరటి బోదెలతో అత్యంత సుందరంగా అలంకరించారు. ప్రత్యేక పుష్పాలంకారాలతో మందిరాన్ని నిర్మించారు. అనంతరం గురుస్వామి బత్తిని కృష్ణమూర్తిబాబు ఆధ్వర్యంలో అర్చకులు నాగసాయి ఫణీంద్ర వేద మంత్రాలతో అయ్యప్ప స్వామి విగ్రహానికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. మండలం నుంచి తరలివచ్చిన అయ్యప్ప భక్తులతో పాటు స్వామి వారి దర్శనానికి వచ్చిన అయ్యప్ప భక్తులు స్వామి వార్లను దర్శించుకున్నారు. భజన పాటలను ఆలపిస్తూ అలరించారు.

# జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన పసుపల విద్యార్థినీ

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్‌:** బనగానపల్లె మండల పరిధిలోని పసుపల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న జి. మైథ్లి రాష్ట్రస్థాయి ఎస్.జి.ఎఫ్ కబడ్డి, అండర్ – 14 పోటీలలో ప్రతిభ సాధించి జాతీయస్థాయిలో ఎస్.జి.ఎఫ్ అండర్–14 పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఎం.మోహన్ రెడ్డి తెలిపారు. విద్యార్థినికి శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ డోర్కాస్‌ను ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.


జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినీతో పాఠశాల అధ్యాపక బృందం

# దోమల నివారణకై గంబుషియా చేపలు

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** దోమల నివారణ కొరకు గంబుషియా చేపలు చెరువులలో నీటి కుంటలలో వదిలినట్లు మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ సాయిబాబాలు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా మలేరియా అసిస్టెంట్ అధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో హోసూరు, దేవనబండ, మద్దికెర, మొలగవల్లి, ఆస్పరి గ్రామాల్లో ఉన్నటువంటి నీటి కుంటలలో దోమల నివారణ కొరకు గంబుషియా చేపలను విడుదల చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ సూపర్‌వైజర్ సాయిబాబా, మలేరియా అసిస్టెంట్ రమేష్, రవి, విజయ్ కుమార్, హనుమంతురెడ్డి, ఎఎన్‌ఎంలు, ఎల్‌హెచ్‌పిలు, ఆశలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావుపూలే వర్ధంతి

**:– నివాళులర్పించిన బిసి సంఘాల ప్రముఖులు**

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా స్థానిక బిర్లాగేట్ (పూలే సర్కిల్) వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ నాయకులు నక్కలమిట్ట శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ నాయకులు నాగేశ్వరరావు యాదవ్, సూగూరు వెంకటేశ్వర్లు, శేషఫణి, సత్రం రామకృష్ణుడు, నాగరాజు యాదవ్ తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతిఒక్కరు విద్య నేర్చుకోవాలనే లక్ష్యంతో మహాత్మ జ్యోతిరావు పూలే పని చేశారని, ఆయన స్ఫూర్తితోనే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచన చేశారని పేర్కొన్నారు. పూలే మనుధర్మాన్ని తీవ్రంగా వ్యతిరేకించారని ఆయన చెప్పారు. కర్నూలు నగరంలో పూలే సర్కిల్‌లో ఆయన విగ్రహంతో పాటు ఆయన సతీమణి సావిత్రిభాయ్ పూలే విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు.


మాట్లాడుతున్న జాతీయ బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు

# బడుగు,బలహీనవర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావుపూలె అని జాతీయ బి.టి సంక్షేమ సంఘం బనగానపల్లె నియోజకవర్గ అద్యక్షులు ఈడిగ వెంకటరమణ గౌడ్, రిటైర్డ్ టీచర్ పుల్లయ్య, సమాజ్‌వాది పార్టీ రాయలసీమ రీజనల్ కోఆర్డినేటర్ పాండురంగ యాదవ్‌లు పేర్కొన్నారు. శుక్రవారంనాడు బనగానపల్లె పట్టణంలో మహాత్మా జ్యోతిబాపూలె వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. భర్తతో కలిసి మహిళా విద్యకై అహర్నిషలు శ్రమించినా సావిత్రిబాయి పూలే చిత్రపటం సైతం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిబాపూలే బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. బి.సి, ఎస్సీ, ఎస్టీల విద్య కోసం కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. బి.సిలలో ఐక్యత రావాలని నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గ్రామాలలో బి.సి సంఘాల కమిటి ఏర్పాటు చేసి పటిష్టం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ శ్రీరాముడు, శివుడు గౌడ్, జనసేన భాస్కర్, సురేష్ బాబు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, శివరామకృష్ణుడు, కొండయ్య గౌడ్, దస్తగిరి, రిటైర్డ్ టీచర్ బాలస్వామి, సంజీవ గౌడ్, మధు సుధాకర్, మనోహర్ యాదవ్, నందవరం శ్రీనివాసులు, మౌలాలి, సుధాకర్ యాదవ్, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.


జ్యోతిరావుపూలె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# జనసేన కార్యకర్త కుటుంబానికి రూ.5లక్షలు అందజేత

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండలంలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త దాసరి శ్రీనివాసులు గత 9నెలల క్రితం బ్రతుకుదెరువు కోసం ప్రొద్దుటూరుకు వెళ్లి రోడ్డు ప్రమాదంలో మరణించాడు. శుక్రవారం బాధిత కుటుంబానికి జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ చింత సురేష్ జనసేన పార్టీ తరపున రూ. 5లక్షలు(ఇన్సూరెన్స్) అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ మృతుడి కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు, పిల్లల చదువు కోసం ఎలాంటి సాయానికైనా అండగా ఉంటుందన్నారు. పిల్లాలకు స్కాలర్‌షిప్ గురించి మాట్లాడి ఇప్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్, మండల నాయకులు మోహన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.


మృతుడి కుటుంబ సభ్యులతో జనసేన నాయకుడు చింతా సురేష్

## నిబంధనలు పాటించకపోతే పాఠశాలల బస్సులపై వేటు తప్పదు

**– ఆత్మకూరు మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ –పాఠశాల బస్సులపై మెరుపుదాడులు చేసిన ఎంవిఐ**

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రైవేటు పాఠశాలలకు చెందిన యాజమాన్యం పాఠశాలల బస్సులను ఎలాంటి భద్రత లేకుండా ఇష్టానుసారంగా నిబంధనలకు విరుద్ధంగా నడిపితే అలాంటి బస్సులపై వేటు తప్పదని ఎవ్వరిని ఉపేక్షించేది లేదని ఆత్మకూరు మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ హెచ్చరించారు. శుక్రవారం ఆత్మకూరు సబ్‌డివిజన్ పరిధిలోని పాఠశాలల బస్సులపై ఎంవిఐ మెరుపు దాడులు నిర్వహించడంతో పాఠశాల యాజమాన్యం బెంబేలెత్తిపోయారు. ప్రధానంగా వెహిల్ ఫిట్‌నెస్, ధృవ పత్రాలు, డ్రైవర్లకు లైసెన్స్‌లు, ఇతర వాహన పత్రాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో విద్యార్థులు సురక్షితంగా బయటకు వెళ్ళడానికి వీలుగా ఎమర్జెన్సి ఎగ్జిట్ వ్యవస్థ పనితీరును పరిశీలించారు. అలాగే అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు రక్షణ కల్పించే ఫైర్‌సేఫ్టి పరికరాలు బస్సుల్లో అందుబాటులో ఉన్నాయా లేదా అని, అవి పనిచేస్తున్నాయా లేదా పరిశీలించి భద్రత ప్రమాణాలు పాటించడంలో లోపాలు ఉన్న కొన్ని బస్సులను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం పాఠశాల బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించరాదని, విద్యార్థుల భద్రత ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వాహనానికి సంబంధించిన పత్రాలు కలిగి ఉండడంతో పాటు బస్సు స్థితి గతులను ప్రతిరోజు పరిశీలించుకోవాలన్నారు . అలాగే డ్రైవర్లను కూడా అనుభవం ఉన్న వారిని నియమించుకోవాలని పిల్లల భద్రతపై డ్రైవర్లకు సరైన అవగాహన కల్పించాలన్నారు. డ్రైవర్లు కూడా అతివేగం, ముందుగా వెళ్లున్న వాటిని ఓవర్ టేక్ చేయడం, ర్యాస్ డ్రైవింగ్ చేయరాదని , నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్‌లు రద్దు చేస్తామని అన్నారు. విద్యార్థుల భద్రతే ముఖ్యమని నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల బస్సులను నడిపితే ఎంత వారైనా సహించేది లేదని బస్సులను సీజ్ చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో రవాణ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మానవ సేవయే..మాధవ సేవ

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** కడప జిల్లా మైదుకూరుకి చెందిన జోష్నా అనే ఒక మహిళ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం రాత్రి మృతి చెందింది. ఆమె మృత దేహాన్ని మైదుకూరుకు తీసుకెళ్ళడానికి ఆమె పిల్లల దగ్గర ఆర్థికస్తోమత లేక ద్రోణాచలం సేవా సమితిని సహాయం కోసం అర్థించగా రాత్రి 1:00 గంటల సమయంలో సేవా సైనికులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి డోన్‌కు చెందిన ఓంసాయిరాం ప్రైవేట్ ఆంబులెన్స్ గురుస్వామి ఆంబులెన్స్‌లో ఉచితంగా తీసుకెళ్ళారు. డీజిల్ ఖర్చులకు ప్రొద్దుటూరుకు చెందిన చరణ్‌తేజ్‌రెడ్డి, యువభారత్ సేవా సమితి శశిధర్‌రెడ్డి, డోన్ 21వ వార్డు కౌన్సిలర్ సాదిక్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో షాదిఖాన రాజా, దాదాహుస్సేన్, సతీష్(పిట్టి)లు పాల్గొన్నారు. సహాయం అందించిన దాత దేవుళ్ళకు ద్రోణాచలం సేవా సైనికులకు జోష్నా పిల్లలు శతకోటి వందనాలు తెలిపారు.



UGC NET
APPSC/ TSPSC DL,JL
Exams Special

# తెలుగు మాండలిక విజ్ఞానం

## సాధన ప్రశ్నలు

(గత వారం తరువాయి...)

**36.వచ్చిండు, తెచ్చిండు, ఇచ్చిండు వంటి పదాలు కనబడే మాండలికం ఏది?**

1) పూర్వమండలం 2) మధ్య మండలం
3) ఉత్తర మండలం 4) దక్షిణ మండలం

**37.'పకాలి' (గంజి అన్నం) అనే పదం ఈ మాండలిక పదం**

1)పూర్వమండలం 2) మధ్య మండలం
3) ఉత్తర మండలం 4) దక్షిణ మండలం

**38. ఒకే భాషలో గల ప్రజల వ్యవహారాల్లో వ్యత్యాసాలను ఇలా అంటారు?**

1) మాండలికం 2) అర్థ విపరిణామం
3) ధ్వని విపరిణామం 4) లోక వ్యవహారం

**39. ఎక్కువమంది ప్రజలకు సమ్మతంగా ఉండి ప్రత్యేకమైన భాషోచ్చారణకు గల పేరు**

1) ప్రామాణిక భాష
2) మాండలిక భాష
3) న్యూన ప్రామాణిక భాష
4) వర్గ మాండలిక భాష

**40. క్రిందివాటిలో సత్యప్రవచనంను గుర్తించండి.**

1) మధ్యాంధ్ర మండలాన్ని మిశ్రవ్యవహార మండలమని అంటారు.
2) ప్రతీమాట వాడుకలోనూ మిగిలిన మూడు మండలాల్లో ఏదో ఒకదానితో కలవడం మధ్యాంధ్ర మాండలికం విలక్షణత.
3) డైలెక్ట్ అనే ఆంగ్ల పదానికి సమానార్థక తెలుగుపదం మాండలికం.
4) పైవన్నీ సరైనవే

**41. క్రిందివాటిలో సత్యప్రవచనాన్ని గుర్తించండి**

1) మాండలిక కోశ నిర్మాత మరుపూరి కోదండరామిరెడ్డి.
2) మరుపూరి కోదండరామిరెడ్డి మాండలిక పరిశోధక జ్ఞాని.
3) జనం ప్రధానంగా వృత్తిపై ఆధారపడతారు కనుక వృత్తిమాండలికాలు ప్రసిద్ధి చెందాయి.
4) పైవన్నీ సరైనవే

**42. క్రిందివాటిలో సత్యప్రవచనంను గుర్తించండి**

1) విద్యాభివృద్ధి మాండలిక భేదాలను తగ్గిస్తుంది
2) విద్యాద్వారా ప్రామాణిక భాషావ్యాప్తి పెరుగుతుంది కనుక
3) 1, 2 రెండూ సరైనవే
4) 1, 2 రెండూ సరైనవి కావు

**43. క్రిందివాటిలో సత్యప్రవచనంను గుర్తించండి**

1) వృత్తి పదకోశాలు తెలుగుకు మాత్రమే పరిమితం
2) ఇవి తెలుగులో మాత్రమే ఉన్నాయి కాబట్టి
3) 'గునాదరం' అనునది రాయలసీమ మాండలిక పదం
4) తెలుగు మాండలిక పరిశోధనలో ఆద్యుడు తూమాటి దొణప్ప

**44. క్రిందివాటిలో అసత్యప్రవచనంను గుర్తించండి**

1) ప్రతీ భాషలోనూ కుల మాండలికాలు ఉండడం మాండలికాల లక్షణం
2) రాయలసీమ, కోస్తా మాండలికాల్లో పరస్పరం ఆదాన ప్రదానాలు కనిపిస్తాయి
3) ఎందుకంటే ఈ రెండు ప్రాంతాల మధ్య భౌగోళిక సంబంధం ఉంది కనుక
4) ఒక భాషలోని పదజాలం ఆ భాష మాట్లాడే వాళ్ళ సంస్కృతిని ప్రతిబింబిస్తుంది

**45. భద్రిరాజు కృష్ణమూర్తి గారి సంపాదకత్వంలో వచ్చిన మాండలిక వృత్తి పదకోశాలు**

1) చేనేత వృత్తి పదకోశం
2) వ్యవసాయ వృత్తి పదకోశం
3) 1 , 2 4) 2 మాత్రమే

**46. చెప్పులను ఏ మాండలికంలో 'మెట్లు' అంటారు?**




1) పూర్వమండలం 2) మధ్య మండలం
3) ఉత్తర మండలం 4) దక్షిణ మండలం

**47. క్రిందివాటిలో ఏది భిన్నమైనది?**

1) మదుం 2) పూడిసిండు
3) భోగట్టా 4) నక్కు

**48. క్రిందివాటిలో సరైన అంశాన్ని గుర్తించండి**

1) మాండలికాల సరిహద్దులను గుర్తించండానికి 'మాండలిక పటాలు' ఉపయోగపడతాయి
2) ధ్వనులను ప్రధానంగా చేసుకొని గీచిన పటాలను 'ఫొనెటిక్ అట్లాసు' అంటారు
3) మాండలిక పటాలలో ప్రధానంగా కనిపించేవి 'వ్యవహార విభజన రేఖలు'.
4) పైవన్నీ సరైనవే

**49. 'మండలం' అనేది ఏ భాషాపదం?**

1) కన్నడ 2) ఉర్దూ
3) సంస్కృతం 4) మరాఠీ

**50. క్రిందివాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి**

1) మండలము అనగా అర్థం 'దేశ భాగము'
2) ఒక జాతి ప్రజలను కానీ, సంఘాన్ని కానీ మండలం అంటారు
3) జిల్లా, రాశి, సమూహం, గుంపు అనేవి మండలానికి పర్యాయ పదాలు
4) పైవన్నీ సరైనవే

**51. మాండలికాన్ని 'మాండలిక భాష' అని వ్యవహరించినవారు ఎవరు?**

1) భద్రిరాజు కృష్ణమూర్తి
2) వేదం వేంకటరాయ శాస్త్రి
3) లంకసాని చక్రధరరావు
4) చిలుకూరి నారాయణరావు

**52. మాండలిక భాష కు పర్యాయ పదాలను గుర్తించండి**

1) ఉపభాష 2) ప్రాదేశిక భాష
3) ప్రాంతీయ భాష 4) 1, 2 , 3

**53. మాండలికాల వల్ల ప్రయోజనాలేవి?**

1) మాండలికాలు భాషకు సజీవ చిహ్నాలు.
2) భాషా స్వరూపాన్నీ, భాషా చరిత్రనూ మాండలికాలు వల్ల తెలుసుకోవచ్చు
3) మాండలికాలు భాషకు సౌందర్యాన్ని, వైవిధ్యాన్ని పెంపొందిస్తాయి
4) పైవన్నీ సరైనవే

**54. ప్రజల మధ్య వ్యవహార ప్రాభల్యం సన్నగిల్లడం వల్ల ఏర్పడే మాండలికాలు**

1) సామాజిక మాండలికాలు
2) చారిత్రక మాండలికాలు
3) ప్రాంతీయ మాండలికాలు
4) జీవశాస్త్రానుసార మాండలికాలు

**55. ఈ మాండలికాలను 'స్థల మాండలికాలు' అంటారు**

1) సామాజిక మాండలికాలు
2) ప్రాంతీయ మాండలికాలు
3) చారిత్రక మాండలికాలు
4) జీవశాస్త్రీయ మండలికాలు

**56. వ్యక్తులు పుట్టి పెరిగిన ప్రాంతాల ఆధారంగా ఏర్పడిన మాండలికాలు**

1) సామాజిక మాండలికాలు
2) ప్రాంతీయ మాండలికాలు
3) చారిత్రక మాండలికాలు
4) జీవశాస్త్రీయ మాండలికాలు

**57. వర్గ మాండలికం, కుల/వర్ణ మాండలికం, వైయుక్తిక మాండలికం అనేవి ఈ మాండలికం పరిధిలోకి వస్తాయి**

1) సామాజిక మాండలికాలు
2) ప్రాంతీయ మాండలికాలు
3) చారిత్రక మాండలికాలు
4) జీవశాస్త్రీయ మాండలికాలు

**58. క్రిందివాటిలో సత్యప్రవచనంను గుర్తించండి**

1) భారతదేశంలో మాత్రమే కులమాండలికాలు ఉన్నాయి.
2) ప్రపంచంలో ఏ ఇతర భాషలో కూడా కులమాండలికాలు లేవు
3) 1,2 రెండూ సరైనవే
4) రెండూ సరికావు

**59. 'త్రాసు' పదం ఇక్కడ కనిపిస్తుంది**

1) నన్నయ భారతంలో
2) తిక్కన భారతంలో
3) ఎఱ్ఱన భారతంలో
4) మారన మార్కండేయ పురాణం

**60. త్రాసు పదానికి మరోరూపం 'తరాజు'. ఈ తరాజు పదం ఈ మండలంలో కనిపిస్తుంది**

1) ఉత్తర మండలంలో
2) పూర్వ మండలంలో
3) దక్షిణ మండలంలో
4) మధ్య మండలంలో

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 36)3 | 37)1 | 38)1 | 39)1 | 40)4 |
| 41)4 | 42)3 | 43)3 | 44)1 | 45)3 |
| 46)4 | 47)2 | 48)4 | 49)3 | 50)4 |
| 51)2 | 52)4 | | | |
| 53)4 | 54)3 | | | |
| 55)2 | 56)2 | | | |
| 57)1 | 58)3 | | | |
| 59)2 | 60)2 | | | |



నుమన్ సేపాన, M.A,B.Ed
విషయ నిపుణులు
శ్రీకాకుళం జిల్లా

## ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల టైంటేబుల్ -2026

ఆంధ్రప్రదేశ్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి, సెకండ్ ఇయర్ పరీక్షలు ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. తొలి రోజు లాంగ్వేజ్ పరీక్షలు జరుగుతాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ పరీక్షలు జరుగుతాయి. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ప్రారంభమై 10వ తేదీతో ముగుస్తాయి.

**ఏపీ ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షల షెడ్యూల్ 2026**

ఫిబ్రవరి 23న లాంగ్వేజ్ పేపర్ 1
ఫిబ్రవరి 25న ఇంగ్లీష్ పేపర్ 1
ఫిబ్రవరి 27న హిస్టరీ పేపర్ 1
మార్చి 2న మ్యాథ్స్ పేపర్ 1
మార్చి 5న బయాలజి పేపర్ 1
మార్చి 7న ఎకనామిక్స్ పేపర్ 1
మార్చి 10న ఫిజిక్స్ పేపర్ 1
మార్చి 12న కామర్స్ పేపర్ 1
మార్చి 14న సివిక్స్ పేపర్ 1
మార్చి 17న కెమిస్ట్రీ పేపర్ 1
మార్చి 20న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ / లాజిక్ 1 పరీక్ష
మార్చి 24న మోడ్రన్ లాంగ్వేజ్ / జియోగ్రఫీ 1



**ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షల షెడ్యూల్ 2026**

ఫిబ్రవరి 24న లాంగ్వేజ్ పేపర్ 2
ఫిబ్రవరి 26న ఇంగ్లీష్ పేపర్ 2
ఫిబ్రవరి 28న హిస్టరీ / బోటనీ పేపర్ 2
మార్చి 3న మ్యాథ్స్ పేపర్ 2 ఎ / సివిక్స్ 2
మార్చి 6న జువాలజి 2 / ఎకనామిక్స్ 2
మార్చి 9న మ్యాథ్స్ పేపర్ 2 బి
మార్చి 11న ఫిజిక్స్ / కామర్స్ / సోషియాలజీ / మ్యూజిక్ 2
మార్చి 13న ఫిజిక్స్ 2
మార్చి 16న మోడ్రన్ లాంగ్వేజ్ / జియోగ్రఫీ 2
మార్చి 18న కెమిస్ట్రీ 2
మార్చి 23న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ / లాజిక్ 2

# నోబెల్ బహుమతులు-2025



**ప్రపంచంలో అత్యున్నత పురస్కారాలుగా భావించే నోబెల్ బహుమతులను స్వీడిష్ శాస్త్రవేత్త ఆల్ఫ్రెడ్ నోబెల్ జ్ఞాపకార్థం 1901లో ప్రారంభించారు. నోబెల్ బహుమతి అనేది వివిధ రంగాలలో అత్యుత్తమ విజయాలు సాధించిన వారికి గుర్తింపుగా ప్రతి సంవత్సరం అందించే ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారం. ఆల్ఫ్రెడ్ నోబెల్ వీలునామాతో 1895లో దీన్ని స్థాపించారు. తొలుత ఈ బహుమతి భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, వైద్యం, సాహిత్యం, శాంతి రంగాలలో మానవాళికి గణనీయమైన కృషి చేసిన వారికి ఇచ్చేవారు. 1969 నుంచీ ఆర్థిక శాస్త్రంలో కూడా బహుకరిస్తున్నారు. ఈ బహుమతులను నోబెల్ జ్ఞాపకార్థం ఆయన వర్ధంతి అయిన డిసెంబరు 10న ప్రదానం చేస్తారు. 2025 నోబెల్ బహుమతుల వివరాలు తెలుసుకుందాం...**

### నోబెల్ బహుమతులు - చరిత్ర

ప్రముఖ శాస్త్రవేత్త ఆల్ఫ్రెడ్ నోబెల్ పేరిట 1901 నుంచి ఈ పురస్కారాలను అందిస్తున్నారు. స్వీడన్‌కు చెందిన ఆల్ఫ్రెడ్ నోబెల్ శాస్త్రవేత్తగానే కాకుండా ఆయుధ వ్యాపారిగా, రచయితగానూ గుర్తింపు పొందారు. డైనమెట్‌ను కనిపెట్టిన ఆయన పేరిట 355 పేటెంట్లు ఉన్నాయి. ఆవిష్కరణలతో పాటు వ్యాపారం ద్వారా నోబెల్ పెద్ద మొత్తంలో సంపద కూడబెట్టారు. తన దగ్గరున్న 90 లక్షల డాలర్ల విలువైన ఆస్తులకు సంబంధించి 1895 నవంబర్ 27న పారిస్‌లో నోబెల్ చివరి వీలునామా రాశారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, మెడిసిన్, లిటరేచర్, శాంతి విభాగాల్లో విశేష కృషి చేసిన వారికి బహుమతులు ఇవ్వాలని ఆయన తన వీలునామాలో పేర్కొన్నారు. 1901 నుంచి ఆయన పేరిట ఐదు విభాగాల్లో నోబెల్ పురస్కారాలను అందజేస్తున్నారు. 1969 నుంచి స్వీడన్ సెంట్రల్ బ్యాంక్ నోబెల్ ఫౌండేషన్‌కు అందించిన భారీ విరాళం ద్వారా ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతులను ఇస్తున్నారు. నోబెల్ శాంతి పురస్కారం మినహా మిగతా ఐదు విభాగాల్లో నోబెల్ పురస్కారాలను ఏటా ఆల్ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి అయిన డిసెంబర్ 10న స్టాక్ హోంలో ప్రదానం చేస్తారు. నోబెల్ శాంతి పురస్కారాన్ని నార్వే రాజధాని ఓస్లోలో ప్రదానం చేస్తారు.

### మెడిసిన్‌లో నోబెల్ బహుమతి విజేతలు

వైద్య రంగంలో అందించిన విశేష సేవలకుగానూ నోబెల్ బహుమతి 2025 ను మేరీ ఇ. బ్రుంకో , ఫ్రెడ్ రామ్స్‌డెల్ మరియు షిమోన్ సకాగుచిలు 'పెరిఫెరల్ ఇమ్యూన్ టాలరెన్స్'("పరిధీయ రోగనిరోధక సహనానికి) సంబంధించిన వారి ఆవిష్కరణలకు" అందుకున్నారు.

మన శరీరంలోకి చొరబడే హానికారక సూక్ష్మజీవులపై యుద్ధం ప్రకటించి, రక్షించాల్సిన రోగనిరోధక వ్యవస్థ.. మన అవయవాలపైనే దాడి చేయకుండా చేసే 'పెరిఫెరల్ ఇమ్యూన్ టాలరెన్స్'పై కీలక పరిశోధనలు చేసిన మేరీ ఈ బ్రన్‌కో (64), ఫ్రెడ్ రామ్స్‌డెల్ (64), సకగూచి(74)లను ఈ ఏటి వైద్య నోబెల్ వరించింది. వీరిలో బ్రన్‌కో, రామ్స్‌డెల్ అమెరికన్లు కాగా సకగూచి జపనీయుడు. బ్రన్‌కో సియాటెల్‌లోని 'ఇన్‌స్టిట్యూట్ ఫర్ సిస్టమ్స్ బయాలజీ'లో సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. రామ్స్‌డెల్.. శాన్‌ఫ్రాన్సిస్కోలోని 'సోనోమా బయో థెరప్యూటిక్స్'లో శాస్త్రీయ సలహాదారుగా పనిచేస్తున్నారు. సకగూచీ 'ఒసాకా యూనివర్సిటీ (జపాన్)'లోని ఇమ్యూనాలజీ ఫ్రాంటియర్ రిసెర్చ్ సెంటర్ గౌరవ ప్రొఫెసర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రైజ్‌మనీ కింద వీరికి 10.64 కోట్లు లభిస్తాయి.

### భౌతికశాస్త్రంలో నోబెల్ పురస్కారం

భౌతికశాస్త్రంలో ఈ ఏడాది నోబెల్ బహుమతి జజాన్ క్లార్క్ , మిచెల్ హెచ్. డెవోరెట్ మరియు జాన్ ఎం. మార్టినిస్‌లను వరించింది. "ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లో మాక్రోస్కోపిక్ క్వాంటం మెకానికల్ టన్నెలింగ్ మరియు శక్తి పరిమాణీకరణ యొక్క ఆవిష్కరణకు" గానూ వీరిద్దరినీ నోబెల్ బహుమతికి ఎంపిక చేసినట్టు స్టాక్‌హోంలోని నోబెల్ కమిటీ వెల్లడించింది.

### రసాయన శాస్త్రంలో నోబెల్ ప్రైజ్

రసాయన శాస్త్రంలో విశేష పరిశోధనలు జరిపిన ముగ్గురు శాస్త్రవేత్తలకు 2025కు గాను నోబెల్ ప్రైజ్ లభించింది. మెటల్-ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ అభివృద్ధి చేసినందుకు గాను సుసుము కిటాగవా, రిచర్డ్ రాబ్సన్, ఒమర్ ఎమ్ యాఘీలకు నోబెల్ బహుమతిని అందించనున్నట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ తెలిపింది. "లోహ-సేంద్రీయ చట్రాల అభివృద్ధి కోసం" మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ (ఎంవోఎఫ్‌ల) అభివృద్ధిలో కీలకపాత్ర పోషించినందుకుగాను జపాన్‌కు చెందిన సుసుము కిటగావా (74), ఇంగ్లండ్‌కు చెందిన రిచర్డ్ రాబ్సన్ (88), జోర్డాన్‌లోని ఒక పేద కుటుంబం నుంచి అమెరికాకు వలసవచ్చి ఉన్నతచదువులు చదివిన ఒమర్ మువాన్నెస్ యాఘీలను ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. 1989ల్లో జరిపిన విశేష పరిశోధనలతో వీరు ముగ్గురూ ఒక కొత్త తరహా మాలిక్యులార్ ఆర్కిటెక్చర్‌ను అభివృద్ధి చేశారు. మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ గురించి సులభంగా అర్థమయ్యేలా చెప్పాలంటే.. లోహ అయాన్లు (మెటల్), కర్బన సమ్మేళనాల(ఆర్గానిక్)తో వీరు ఒక జాలీ లాంటి నిర్మాణాన్ని అభివృద్ధి చేశారు. అత్యంత సూక్ష్మమైన రంధ్రాలు కలిగిన స్పాంజీ నీటిని పీల్చుకున్నట్టుగా.. వీరు తయారుచేసిన మెటల్-ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్ వాయువులను తన లోపలికి పీల్చేసుకుంటుంది. ఇంధన రూపంలో ఉదజని (హైడ్రోజన్) నిల్వకు.. వాతావరణంలోని కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహించడానికి, ఔషధాల రవాణా, తదితర రంగాల్లో ఈ మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్ వర్క్స్ ఎంతగానో ఉపయోగపడతాయి. ఎడారి గాలుల నుంచి నీటిని సంగ్రహించడానికి, విషవాయువుల నిల్వకు, రసాయన ప్రతిస్పందనల ప్రేరేపణకు ఈ ఫ్రేమ్‌వర్క్స్‌ను ఉపయోగించవచ్చని నోబెల్ కమిటీ వివరించింది. ఈ ముగ్గురిలో సుసుము కిటగావా 1989లో ఎంవోఎఫ్‌ల అభివృద్ధికి కీలకమైన పోరస్ కో-ఆర్డినేషన్ పాలిమర్స్ అనే భావనను పరిచయం చేశారు. వాయువుల నిల్వకు, వాయువులను వేరుచేయడానికి వాటిని ఎలా వాడుకో వాలనేదానిపై విస్తృతంగా పరిశోధనలు చేశారు. ఆయన్ను మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ పితామహుడుగా పరిగ ణిస్తారు. రిచర్డ్ రాబ్సన్ 1990లో లోహ అయాన్లు, ఆర్గానిక్ లింకర్లను కలిపి 2డి, త్రీడీ జాలీలను నిర్మించ వచ్చని నిరూపించారు. ఆయన్ను 'నెట్‌వర్క్ కెమిస్ట్రీ పయనీర్'గా అభివర్ణిస్తారు. వీరిద్దరి పరిశోధనల ఆధారంగా 1995లో మువాన్నెస్ యాఘీ ఎంవోఎఫలను సైద్ధాంతికంగా, నిర్మాణాత్మకంగా, మరింత అధునా తనంగా అభివృద్ధి చేశారు. అందుకే ఆయన్ను ఎంవో ఎఫ్‌ల వ్యవస్థాపకుడుగా పేర్కొంటారు. సుసుము కిటగావా ప్రస్తుతం క్యోటో యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. రాబ్సన్ యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్‌లో, యాఘీ యూనివర్సిటీ ఆఫ్ క్యాలిఫోర్నియాలో సేవలందిస్తున్నారు.




### సాహిత్య నోబెల్

సాహిత్యంలో నోబెల్ బహుమతి 2025ను లాస్లో క్రాస్నాహోర్కై అందురుంటారు. "అపోకలిప్టిక్ భయానక పరిస్థితుల మధ్య, కళ యొక్క శక్తిని పునరుద్ఘాటించే అతని బలవంతపు మరియు దార్శనిక కృషికి" ఈ పురస్కారానికి ఎంపిక చేశారు.

### నోబెల్ శాంతి బహుమతి

ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతిని వెనిజులా ప్రతిపక్ష నేత మరియా కొరీనా మచాడో దక్కించుకున్నారు. నియంతృత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న ఆమె ప్రజాస్వామ్య విలువలకు ప్రతిరూపమని నోబెల్ కమిటీ ప్రశంశించింది. చీకటి అలుముకున్న దేశంలో ప్రజాస్వామ్య జ్వాలను రగిలించిన వ్యక్తి అని ఆమెను కీర్తించింది. నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకున్న వ్యక్తికి 11 మిలియన్ స్వీడిష్ క్రోనర్ (భారత కరెన్సీలో రూ. 8.5 కోట్లు) నగదు బహుమతిగా ఇస్తారు.

దేశంలోని అందరూ నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటేసేలా ఆమె కృషి చేశారు. దేశ ప్రజల ప్రజాస్వామ్య హక్కుల కోసం తన అలుపెరగని పోరాటంతో ఆమె ఈ ఏడాది ప్రపంచాన్ని అత్యంత ఎక్కువగా ప్రభావితం చేసిన తొలి 100 మంది వ్యక్తుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. మరోవైపు నోబెల్ శాంతి పై ఎన్నో ఆశలు పెట్టుకున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిరాశకు లోనయ్యారు. బయటి ప్రచారం తమ కమిటీ నిర్ణయాన్ని ప్రభావితం చేయదని, సభ్యులు పూర్తి స్వతంత్రంగా వ్యవహరిస్తారని నోబెల్ కమిటీ ప్రకటించింది.

ట్రంప్‌ను అధిగమించి నోబెల్‌ను దక్కించుకున్న మచాడోపై ప్రస్తుతం విమర్శలు కూడా చెలరేగుతున్నాయి. రాజకీయ ప్రత్యర్థులతోపాటు వామపక్ష వాదులు, అంతర్జాతీయ మానవ హక్కుల సంఘాలు ఆమెను తూర్పారబడు తున్నాయి. వెనిజులా వ్యవహారాల్లో విదేశీ శక్తుల జోక్యానికి మచాడో మద్దతు పలికారని, సొంత దేశంపై విదేశీయుల ఆంక్షలకు ఆమె వంతపాడారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ఆర్థిక శాస్త్ర నోబెల్

ఆర్థిక శాస్త్రంలో జోయల్ మోకిర్, ఫిలిప్ అఘియాన్, పీటర్ హెూవిట్‌లకి నోబెల్ పురస్కారాన్ని ప్రకటించారు. ఆవిష్కరణలతో జరిగే ఆర్థిక ప్రగతిని ఈ శాస్త్రవేత్తలు వివరించినట్లు నోబెల్ కమిటీ పేర్కొన్నది. సాంకేతిక ప్రగతి ద్వారా సాధించే సుస్థిర అభివృద్ధికి కావాల్సిన అంశాలను ఆర్థిక శాస్త్రవేత్త మోకిర్ గుర్తించారు. క్రియేటివ్ డిస్ట్రక్షన్ ద్వారా జరిగే సుస్థిర ప్రగతి సిద్ధాంతాన్ని ఇద్దరు శాస్త్రవేత్తలు అందించారు.

### నోబెల్ ప్రైజ్ - ముఖ్యాంశాలు

- నోబెల్ పురస్కారానికి ఎంపికైన అతిపిన్న వయస్కురాలిగా పాకిస్థాన్‌కు చెందిన మలాలా యూసఫ్‌జాయ్ గుర్తింపు పొందింది. 2014లో కైలాష్ సత్యార్థితో పాటు ఆమెకు నోబెల్ శాంతి పురస్కారం లభించింది. అప్పటికీ ఆమె వయసు 17 ఏళ్లే.
- నోబెల్ పురస్కారానికి ఎంపికైన పెద్ద వయస్కుడిగా.. జాన్ గూడెన్‌బర్గ్ గుర్తింపు పొందారు. 2019లో 92 ఏళ్ల వయసులో ఆయన నోబెల్ బహుమతి అందుకున్నారు.
- రెడ్ క్రాస్ సంస్థ అత్యధికంగా మూడుసార్లు నోబెల్ శాంతి పురస్కారానికి ఎంపికైంది. ఈ సంస్థను ఏర్పాటు చేసిన హెన్రీ డునంట్‌కు సైతం 1901లో నోబెల్ శాంతి బహుమతి లభించింది.
- నోబెల్ బహుమతిని ఇతరులతో పంచుకోకుండా.. రెండుసార్లు గెలుచుకున్న ఏకైక వ్యక్తి లినస్ పాలింగ్. 1952లో కెమిస్ట్రీలో, 1962లో శాంతి విభాగంలో ఆయనకు నోబెల్ దక్కింది.
- పోలాండ్-ఫ్రాన్స్‌కు చెందిన మహిళా శాస్త్రవేత్త మేడం క్యూరీ 1903లో ఫిజిక్స్‌లో, 1911లో కెమిస్ట్రీలో నోబెల్ బహుమతిని సొంతం చేసుకున్నారు.
- అమెరికాకు చెందిన జాన్ బర్డీన్ 1956, 1972ల్లో ఫిజిక్స్‌లో నోబెల్ బహుమతి సాధించారు.
- ఎఫ్. సాంగెర్, బర్రీ షార్ప్‌లెస్ సైతం రెండు పర్యాయాలు కెమిస్ట్రీలో నోబెల్ అందుకున్నారు.

### మహాత్మా గాంధీకి ఎందుకు ఇవ్వలేదు?

బ్రిటిషర్లతో అంహిసాత్మక విధానంలో పోరాడిన మహాత్మా గాంధీ పేరును 1937, 1938, 1939, 1947, 1948ల్లో ఐదుసార్లు నామినేట్ చేసినప్పటికీ.. ఆయనకు నోబెల్ శాంతి బహుమతిని ప్రకటించలేదు. 1948లో గాంధీ హత్యకు గురి కావడంతో.. ఆ ఏడాది నోబెల్ శాంతి బహుమతికి ఎంపిక చేయడానికి తగిన వ్యక్తి లేరనే కారణంతో నోబెల్ శాంతి పురస్కారానికి ఎవర్నీ ఎంపిక చేయలేదు.

### నోబెల్ ప్రైజ్ విజేతలు - 2025

| కేటగిరీ | విజేతలు | ఎందుకు ప్రకటించారు |
|---|---|---|
| మెడిసిన్ | మేరీ ఇ. బ్రుంకో , ఫ్రెడ్ రామ్స్‌డెల్, షిమోన్ సకాగుచి | 'పెరిఫెరల్ ఇమ్యూన్ టాలరెన్స్'పరిశోధన |
| భౌతికశాస్త్రం | జాన్ క్లార్క్ , మిచెల్ హెచ్. డెవోరెట్ , జాన్ ఎం. మార్టినిస్ | "ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లో మాక్రోస్కోపిక్ క్వాంటం మెకానికల్ టన్నెలింగ్ మరియు శక్తి పరిమాణీకరణ యొక్క ఆవిష్కరణకు" |
| రసాయన శాస్త్రం | సుసుము కిటాగవా, రిచర్డ్ రాబ్సన్, ఒమర్ ఎమ్ యాఘీ | మెటల్-ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ అభివృద్ధి |
| సాహిత్యం | లాస్లో క్రాస్నాహోర్కై | అపోకలిప్టిక్ భయాలమధ్య కళ శక్తిని చాటిన రచనలు |
| శాంతి | మరియా కొరీనా మచాడో | వెనిజులలో నియంతృత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించినందుకు |
| ఆర్థిక శాస్త్రం | జోయల్ మోకిర్, ఫిలిప్ అఘి యాన్, పీటర్ హెూవిట్ | ఆర్థిక ప్రగతి సిద్ధాంత వివరణ |

### భారత్ నుంచి నోబెల్ ప్రైజ్ పొందినవారు

1. రవీంద్రనాథ్ ఠాగూర్ - 1913 - సాహిత్యం
2. సీవీ రామన్ - 1930 - ఫిజిక్స్
3. మదర్ థెరిస్సా - 1979 - శాంతి
4. అమర్త్యసేన్ - 1998 - ఆర్థిక శాస్త్రం
5. కైలాష్ సత్యార్థి - 2014 - శాంతి
6. హరగోబింద్ ఖొరానా - 1968 - మెడిసిన్
7. సుబ్రమణ్యన్ చంద్రశేఖర్ - 1983 - ఫిజిక్స్
8. విదియాధర్ సూరజ్‌ప్రసాద్ నైపాల్ - 2001 సాహిత్యం
9. వెంకటరామన్ రామకృష్ణన్ - 2009 - కెమిస్ట్రీ
10. అభిజిత్ బెనర్జీ - 2019 - ఎకనమిక్స్

- మలేరియాపై పరిశోధనలు చేసిన రొనాల్డ్ రాస్ (1902 - మెడిసిన్), జోసెఫ్ రుడ్యార్డ్ కిప్లింగ్ (1907 - సాహిత్యం) బ్రిటన్ పౌరులైనప్పటికీ భారత్‌లో ఉన్న సమయంలో వారికి నోబెల్ బహుమతి దక్కింది. దీంతో భారత్ నుంచి మొత్తంగా 12 మందికి నోబెల్ పురస్కారం లభించినట్లైంది. వీరిలో ఐదుగురు భారతీయులు కాగా.. ఏడుగురు భారత మూలాలున్నవారు లేదా ఇక్కడ నివసిస్తున్నవారు ఉన్నారు.

# హెల్మెంట్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి-డిఎస్పీ

**– హెల్మెంట్‌పై అవగాహన కల్పిస్తు పోలీసుల బైక్ ర్యాలీ**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** మోటర్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెంట్ తప్పనిసరిగా వాడాలని, హెల్మెంట్ వాడకం వల్ల తమ ప్రాణాలు కాపాడకోవడమే కాక మీ పై ఆధారపడిన వారిని అనాథలు చేయకుండా హెల్మెంట్ కాపాడుతుందని డిఎస్పీ రామాంజి నాయక్ అన్నారు. శుక్రవారం ఆత్మకూరు డివిజన్ పరిధిలోని కొత్త పల్లి, పాములపాడు, వెలుగోడు మండల పోలీసు స్టేషన్‌తో పాటు పట్టణ పోలీసు సిబ్బందితో కలిసి హెల్మెంట్‌పై అవగాహన కల్పిస్తు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. నంద్యాల జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు స్థానిక పోలీసు స్టేషన్ వద్ద ర్యాలీని డిఎస్పి రామాంజి నాయక్ ప్రారంభించగానంద్యాలటర్నింగ్, రఘునాథ్‌సెంటర్,ఆర్టిసి బస్టాండ్, కెజి రోడ్డు వెంట ర్యాలీ నిర్వహించి గౌడు సెంటర్ చేరుకొని ప్రజలకు హెల్మెంట్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి రామాంజి నాయక్ మాట్లాడుతూ హెల్మెంట్ ధరించకపోవడం వల్ల మీ ఒక్కరి ప్రాణాలు కాదు మీపై ఆధారపడిన వారు అనాథలవుతా రనే విషయాన్ని ప్రతి వాహన దారుడు గుర్తుంచుకోవాలన్నారు.


హెల్మెంట్‌పై అవగాహన కల్పిస్తున్న డిఎస్పీ రామాంజి నాయక్

బైక్‌పై వెళ్లేటప్పుడు సెల్‌ఫోన్ మాట్లాడడం, అతివేగం, మద్యం సేవించి నడపడం, ముందే వెళ్లే వాహనాలను ఓవర్ టేక్ చేయడం లాంటి చేయరాదన్నారు. ప్రధానంగా బైక్‌పై వెళ్లే వారే రోడ్డు ప్రమాదాలకు అధికంగా గురవుతున్నారని, తప్పనిసరిగా ప్రతి ఒక్క బైక్ రైడర్ హెల్మెంట్‌ధరించాలని కోరారు . ఈ కార్యక్రమంల ఆత్మకూరు సిఐలు సురేష్ కుమార్ రెడ్డి, రాము, ఎస్ఐ నారాయణ రెడ్డి, కొత్తపల్లి ఎస్ఐ జయశేఖర్, పాములపాడు ఎస్ఐ సురేష్, పిఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్‌బోర్డుల ఆస్తులను కాపాడాలని ప్రజాదర్బార్‌లో మస్జీద్ నాయకుల వినతి

**ఆదోని, మేజర్ న్యూస్:** వక్ఫ్‌బోర్డు ఆస్తుల ను కాపాడాలని టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడుకు నథాడ్ ఇస్మాయిల్ తెలిపారు. శుక్రవారం టీడీపీ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్‌లో వక్ఫ్‌బోర్డు ఆస్తులను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని టీడీపీ ఇంచార్జ్‌కి ఇమామ్ కాశీం మస్జీద్ అధ్యక్షుడు నథాడ్ ఇస్మాయిల్ వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆస్తులైన ఆరు దుకా ణాలు, రెండు ఇండ్లను మసీదుకు సంబం. దించినవి వక్ఫ్‌బోర్డులో రిజిష్టర్ చేయాలని


టీడీపీ ఇంచార్జ్ మీనాక్షి నాయుడును సన్మానిస్తున్న మస్జీద్ మెంబర్స్

వక్ఫ్‌బోర్డు చైర్మన్ పత్రాలను తీసుకెళ్లారు. వక్ఫ్‌బోర్డు చైర్మన్ బోర్డు మీటింగ్‌లో పెట్టి రిజిష్టర్ చేసుకోవాలని హైకోర్టు న్యాయవాది కి టీడీపీ ఇంచార్జ్ తెలియజేశారు. వక్ఫ్ బోర్డు ఆస్తులను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, ఆన్‌లైన్ గడువు డిసెంబర్ 5వ తేదిన వాయిదా వేశారు. ఈ గడువును మూడు నెలలు పెంచాలని వారు కోరారు. రూ. 90కోట్లు మసీదులకు మంజూరు చేయడం పట్ల సీఎం చంద్రబాబు, టీడీపీ ఇంచార్జ్ మీనాక్షి నాయుడులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మీనాక్షి నాయుడుకు మస్జీద్ అధ్యక్షులు, మస్జీద్ మెంబర్స్ శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ ఇస్మాయిల్, ప్రెసిడెంట్ షబ్బీర్ అహ్మద్, కమిటీ మెంబర్ ఖాజ, అబ్దుల్ గని, తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజును చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**– పంటల నుంచి లాభాల దాకా.. పంచసూత్రాలతో వ్యవసాయంలో విప్లవం– రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య**


పంచసూత్రాలు వివరిస్తున్న ఎమ్మెల్యే జయసూర్య

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** మండలంలోని 80 బన్నూరు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో రైతుల ఇంటింటిని సందర్శించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలు, అలాగే వ్యవసాయంలో పంచసూత్రాల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం ముఖ్య లక్ష్యం రైతును రాజును చేయడమే అని అన్నారు. భూ యజమాని రైతు కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 14 వేలు, కేంద్రం పిఎం కిసాన్ కింద రూ. 6 వేలు కలిపి మొత్తం రూ. 20 వేలు ఆర్థిక సాయం అందజేస్తుందని అన్నారు. పంచసూత్రాలు నవశకానికి నాంది నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ వంటి ఆర్థిక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. పంటల నుంచి రైతుకు లాభముదాకా పంచసూత్రాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి విప్లవాన్ని తీసుకొస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎంపీడీఓ గోపీకృష్ణ, తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్, మండల వ్యవసాయ అధికారి కృష్ణా రెడ్డి, డిసిసి కమిటి చైర్మెన్ పరమేశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ గిరీశ్వర్ రెడ్డి, సొసైటి చైర్మెన్ పిక్కిలి శ్రీనివాసులు, రమణా రెడ్డి, శేఖర్ గౌడు, సర్పంచు బాల మద్దిలేటి, రాముడు, కృష్ణా రెడ్డి, ఉస్మాన్ బాషా, మాబాషా, మహమ్మద్ బాషా, లక్ష్మన్న గౌడు, రవికాంత్, జంగాల పెద్దన్న, మన్సూర్ బాషా, రవి యాదవ్, మాజీ సర్పంచు శ్రీనివాస్ గౌడు, దేవసహాయం, బాబు, అధికారులు డిప్యూటి తహశీల్దార్ నాగన్న, ఏపీఓ రేష్మ, ఏఈ బషీర్, కెసి కెనాల్ ఏఈ శ్రీనివాస్ నాయక్, కార్యకర్తలు, రైతులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలు



**పాములపాడు మేజర్ న్యూస్ :** మండలంలో మహాత్మ జ్యోతి రావు పూలే 135వ వర్ధంతిని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహి ంచారు. స్థానిక ప్రజాప్రతినిధు లు, సంఘ నాయకులు పాల్గొ ని పూలే విగ్రహానికి మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ సెక్రటరీ ఆర్. ఎస్. ఆర్. గోపాల్ మాట్లాడుతూ, సమాజంలో కులపరమైన వివక్ష, సామాజిక అసమానతలను తొలగించేందుకు జీవితాంతం పోరాటం చేసిన మహానుభావుడు పూలే అని పేర్కొన్నారు. మహిళల హక్కుల పరిరక్షణకై, నిరక్షరాస్యత నిర్మూలనకై ఆయన చేసిన సేవలు భారతీయ సమాజ సంస్కరణలో చిరస్మరణీయ అధ్యాయమని తెలిపారు.దేశానికి స్వాతంత్ర్యం రాక ముందే విద్య, చైతన్యం, సమానత్వం కోసం పూలే చేసిన కృషి అమూల్యమని గుర్తుచేశా రు.కార్యక్రమంలో బిజెపి మండలఅధ్యక్షుడు రాయపాటి మురళీమోహన్, ప్రధాన కార్య దర్శి నాగలింగమయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయుడు శివలక్ష్మి రెడ్డి, అబ్రహం, పవన్, బాలస్వా మి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరీ అమ్మవారికి పల్లకీ సేవ

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్ః** శుక్రవారం పురస్కరించుకొని ఆలయంలో శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో పూజించి పల్లకిపై కూర్చొనబెట్టి, ప్రధాన ఆలయం చుట్టూ పల్లకి సేవను నిర్వహించారు. ఈ పల్లకిసే వలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నా రు. ఈకార్యక్రమంలో ఆలయ ఈ.ఒ శ్రీనివాస రెడ్డి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.


పల్లకిసేవ దృశ్యం

# జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి రేసులో యువ నాయకుడు


ఎండ్లూరి లాజరస్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః** జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి రేసులో యువ నాయకుడు, మాజీ ఎస్‌సి సెల్ చైర్మన్ ఎండ్లూరి లాజరస్ బరిలో నిలిచాడు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ విద్యార్థి నాయకుడిగా, జాతీయ విద్యార్థి సమైక్య(ఎన్ఎస్ఎఫ్) టౌన్ అధ్యక్షుడిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా, జిల్లా అధ్యక్షుడిగా పనిచేసినట్లు తెలిపారు. ఎస్‌విఎస్‌లో రాష్ట్ర అధ్యక్షుడిగా, ఆర్‌యులో జెఎసి నాయకుడిగా అనేక పోరాటాలు చేశానన్నారు. 2021లో కాంగ్రెస్ పార్టీలో మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు అధ్యక్షతన పార్టీలో చేరినట్లు తెలిపారు. మొదటగా డిసిసి సహాయ కార్యదర్శిగా 2021 నుండి 2022వరకు, జిల్లా కార్యదర్శిగా 2022-23, జిల్లా ఎస్‌సి సెల్ చైర్మన్‌గా 2023-24, 2024లో జనరల్ ఎలక్షన్స్‌లో కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీలో ఉన్నట్లు తెలిపారు. పార్టీ అవకాశం ఇస్తే డిసిసిగా అందరిని కలుపుకుని పార్టీని బలోపేతం చేస్తానని తెలియజేశారు. కావున అధిష్టానం తనకు అవకాశం కల్పించాలని కోరారు.

# 30న ఉమ్మడి జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలు


హ్యాండ్ బాల్ సంఘం కార్యదర్శి డా. రుద్ర రెడ్డి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ ః** ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి సీనియర్ పురుషుల హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలను ఈ నెల 30న నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా హ్యాండ్ బాల్ సంఘం కార్యదర్శి డాక్టర్ రుద్ర రెడ్డి శుక్రవారం తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు డిసెంబరు 4 నుండి 6వ తేదీ వరకు ఔట్‌డోర్ స్టేడియంలో జరగబోయే 11వ రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల చాంపియన్ షిప్ పోటీల్లో కర్నూలు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. మరిన్ని వివరాల కు 9666110580,9440222232ను సంప్రదించాలన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఉన్న విద్యుత్ స్థంబాలకు ఎలక్ట్రిక్ బల్బులు ఏర్పాటు

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** మండల కేంద్రమైన కొలిమిగుండ్లలోని ఎస్సీ , ఎస్టీ మరియు మెయిన్ రోడ్ కొండాపేట ఏరియాలో తెలుగుదేశం కమిటీ విన్నపం మేరకు , మంత్రి వర్యులు శ్రీ బి.సి జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు డిప్యూటీ ఎంపిడిఓ కె. చంద్రమౌళీశ్వర గౌడ్, సర్పంచ్ శివరాముడు మరియు పంచాయితీ సెక్రెటరీ తక్షణమే స్పందించి విద్యుత్ వీధి స్థంభాలకు అవసరమైన ఎలక్ట్రిక్ బల్బులను అమర్చడం జరిగింది. విద్యుత్ బల్బులు వెలగ ని చోట కొత్తవి మార్చాలని ఆయా కాలనీలు విద్యుత్ కాంతులతో వెలగాలని తెలిపారు. కాలనీవాసులందరూ మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి, సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# బూత్ స్థాయి నుంచి టీడీపీని బలోపేతం చేయాలి


మాట్లాడుతున్న మైనార్టి ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మెన్

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** బూత్ స్థాయి నుంచి తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు అందరం కలిసికట్టుగా పనిచేయాల్సి ఉందని రాష్ట్ర మైనార్టి ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మెన్ మౌలానా ముస్తాక్ అహమ్మద్ తెలిపారు. శుక్రవారం మండలంలోని శింగరాజుపల్లి, గుమ్మడాపురం, ముస లిమడుగు, ఎర్రమటం, పాతమాడుగుల గ్రామాలను బూత్ కన్వీనర్లతో మండల కన్వీనర్ లింగస్వామి గౌడు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. గ్రామ స్థాయిలో పార్టీని బలో పేతం చేసేందుకు చేపట్టాల్సిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అందరు కలిసికట్టుగా పని చేయాలని అన్నారు. పార్టీలో గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వర్గ విబేధాలు విడిచి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని అన్నారు. గతంలో కొత్తపల్లి మండలం టీడీపీకి కంచుకోట అని అన్నారు. అయితే కొన్ని లోటుపాట్లు వల్ల కొన్ని బూత్‌లలో ఓటు శాతం తగ్గిందన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కష్టపడి ఎన్నికల్లో విజయం సాధించాలని కోరారు. ఎక్కడా ఎలాంటి లోపం లేకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ మండల కన్వీనర్ జడ్డు వెంకట్ రెడ్డి, టీడీపీ నాయకులు షఫీవుల్లా, కోక్లస్టర్ అమర్నాధ్ యాదవ్, బుచ్చిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, స్వామి రెడ్డి, నాగశేషన్న యాదవ్, చంద్రా రెడ్డి, లింగన్న, మన్సూర్, డా.రాము, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః** అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని మాజీ ఎమ్మెల్సీ ఏఐసిసి సభ్యులు ఎం సుధాకర్ బాబు అన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాల యంలో మొదటగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ బాబు మాట్లాడుతూ సామాజిక కార్యకర్తగా, మేధావి గా, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్తగా, రచయితగా, కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాలుగా అణచివేతకు గురైన బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడి సాధికారత కల్పనకు కృషి చేసిన మహానీయుడు అన్నారు. ఈ కార్య క్రమంలో ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు బతుకన్న, ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు బజారన్న, నాయకులు షేక్ ఖాజా హుస్సేన్, సత్యరాజు, షేక్ మాలిక్ బాష తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com

శనివారం | 29 నవంబరు 2025

# విద్యార్థుల ఆరోగ్యం, భద్రతే లక్ష్యంగా హాస్టల్స్ నిర్వహణ ఉండాలి

**:- కలెక్టర్ డా.ఏ సిరి**

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఉన్న సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లను అధికారులు సరిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి ఆదేశించారు. శుక్రవారం సంక్షేమ శాఖల అధికారులు, విద్యాధికారి, రెసిడెన్షియల్ స్కూళ్ల సమన్వయకర్తలతో కలెక్టర్ డా.ఏ సిరి ఫోన్ ద్వారా సమావేశం (టెలీకాన్ఫరెన్స్) నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హాస్టళ్ల హాస్టళ్లలో ఉండే విద్యార్థుల ఆరోగ్య విషయాలు, వారి భద్రత విషయంలో జాగ్రత్తగా ఉండాలని, ఈ విషయంలో తప్పు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. పిల్లలు వసతులు లేక కష్టపడకూడదన్నారు. హాస్టల్ పరిసరాలు,


టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి

వంటగది, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులకు తాజా కూరగాయలతో చేసిన వేడి భోజనాన్ని మాత్రమే ఇవ్వాలని, బయటి ఆహారం తీసుకురాకూడదన్నారు. మంచినీటి ట్యాంకులు శుభ్రం చేయించి ఆ నీటిని పరీక్షించాలన్నారు. పిల్లలకు ఆరోగ్యం బాగోలేకపోతే వెంటనే డాక్టర్ల దగ్గరకు తీసుకెళ్లి, అవసరమైతే ఆసుపత్రిలో చేర్పించాలన్నారు. అనారోగ్యంతో ఉన్న ఒక్క విద్యార్థి కూడా కష్టపడకూడదన్నారు. హాస్టళ్లలో వస్తువుల నిర్వహణను సరిగా చేయాలన్నారు. మరుగుదొడ్ల మరమత్తులకు అవసరమైన ప్రతిపాదనలు పంపాలని అధికారులను కోరారు. పారిశుద్ధ్యానికి పనివారు కావాలంటే దానికి సంబంధించిన పత్రాలు కూడా పంపాలన్నారు. పాములు రాకుండా జాలీలు ఏర్పాటు చేయాలన్నారు. పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు లేకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఏ చిన్న తప్పు జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.సాంఘీక సంక్షేమ శాఖ అధికారి రాధిక, బిసి సంక్షేమ శాఖ అధికారి ప్రసూన, విద్యాధికారి శామ్యూల్ పాల్ పాల్గొన్నారు.

# వసతి గృహాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం ఇవ్వాలి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** వసతి గృహాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సోషల్ వెల్ఫేర్ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ రాజకుమారి వసతి గృహాలలో వసతుల కల్పనపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని వసతి గృహాలలో విద్యార్థులకు మౌళిక వసతులు కల్పించి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులను వార్డెన్‌లు తమ కన్నబిడ్డల్లా చూసుకోవాలని ఎటువంటి సంఘటనలు జరిగినా వసతి గృహాల సంక్షేమ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లాలోని వసతి గృహాలకు 28 కమ్యూనిటీ శానిటీ కాంప్లెక్స్‌లు మంజూరయ్యాయని ఇవన్నీ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇంకా పాఠశాలలో వసతి గృహాలలో జరుగుతున్న భవన నిర్మాణ పనులు కాంపౌండ్ వాల్ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసి అందుకు సంబంధించిన బిల్లులను ఆర్‌డబ్ల్యుఎస్ లాగిన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ఇకనుంచి హాస్టల్‌ను తరుచూ విజిట్ చేయడం జరుగుతుందని వసతి గృహాలలో విద్యార్థుల నుంచి ఎటువంటి అసంతృప్తి తలెత్తకుండా వార్డెన్లు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తూ విధులు నిర్వహించాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్, సోషల్ వెల్ఫేర్ డిడి చింతామణి, అధికారులు పాల్గొన్నారు.


అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి

# క్రీడలు అంటే ఎమ్మిగనూరు వైపు చూడేలా చేస్తాం

**-ఎమ్మిగనూరులో ప్రతిభ ఉన్న క్రీడాకారులు ఉన్నారు**

**-జాతర ప్రతి ఏడాది మాదిరిగా వైభవం నిర్వహిస్తాం**

**-బీవీ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ**

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** శ్రీ నీలకంటేశ్వర స్వామి జాతర సందర్భంగానిర్వహించే క్రీడలుఎమ్మిగనూరువైపుచూడేలా చేస్తామని ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి అన్నారు. శుక్రవారం మాజీ మంత్రి బీవీ. మోహన్ రెడ్డి స్మారక అంతర్ రాష్ట్ర క్రికెట్ పోటీలను అట్టహాసంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే బీవీ క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ 2013లో ప్రారంభమైన ఈ టోర్నమెంట్ నేటికీ అద్భుతంగా కొనసాగుతూ వస్తుందన్నారు.ఎమ్మిగనూరులో మట్టిలో మాణిక్యాలుగా ప్రతిభఉన్న క్రీడాకారులు ఎక్కువ శాతం ఉన్నారని వారిని ఎప్పటికి ప్రోత్సహిస్తూ వస్తామన్నారు. అంతర్ రాష్ట్రాల నుంచి క్రీడాకారులు పాల్గొనడం సంతోషకరమన్నారు. ఎమ్మిగనూరుకు ముందే నిలకంటేశ్వర స్వామి జాతర ముందే వచ్చింది ఎమ్మిగనూరు జాతర ప్రతి ఏడాది మాదిరిగా వైభవం నిర్వహిస్తామని, బండ లాగుడు, కబడి, ఫుట్బాల్, కబడ్డీ, వాలీబాల్ పోటీలు జరుగుతాయన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి ముందు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ మల్లయ్య, టీడీపీ నాయకులు భాస్కర్ల చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, మండల కన్వీనర్లు కేటీ. వెంకటేష్, ఖాసీం వలి, తిరుపత్తయ్య నాయుడు, కుర్ని కార్పొరేషన్ చైర్మన్ కామర్తి మిన్నప్ప, పార్టీ కౌన్సిలర్లు, టోర్నమెంట్ అర్గనైజర్లు రంగస్వామి గౌడ్, సురేష్ చౌదరి, బందే నవాజ్, టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.


క్రికెట్ ఆడి పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీవీ

# రైతుకు అండగా కూటమి ప్రభుత్వం

**-గుండ్రేవులలో రైతన్న మీకోసం కార్యక్రమము**

**-ముఖ్యదితిగా పాల్గొన్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి**

**-లాభసాటి వ్యవసాయం చేయాలని రైతులకు వెల్లడి**

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** సి.బెలగల్ మండలం గుండ్రేవుల గ్రామంలో శుక్రవారం అధికారులు రైతన్న మీకోసం కార్యక్రమము నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యతిథిగాఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొని రైతులనుద్దేశించి మాట్లాడుతూ రైతులు లాభసాటి వ్యవసాయం చేయాలని అందుకు ప్రకృతి వ్యవసాయం వైపు రైతులుదృష్టి సారించాలని పేర్కొన్నారు.వ్యవసాయంలో మోతాదుకు మించి ఎరువులు వాడకంతో భూమిలో పోషక విలువలు తగ్గి సారవంతంలేని భూమిగా మారి వ్యవసాయానికి పనికిరాని భూమిగా మారుతుందని అందుకు ప్రకృతి వ్యవసాయం,వర్మికంపోస్టు, పెడ ఎరువు, పచ్చి రొట్టె ఎరువుల వాడకం పెరగాలని తద్వారా భూమిలో పోషక విలువలు పెరిగి వ్యవసాయంలో ఆరోగ్యకరమైన పంటలు,తెగుళ్ల నుండి రక్షణ లభిస్తుందని ఆదిశగా రైతు సోదరుల ఆలోచన చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి జి.మల్లేష్ కుమార్,కర్నూల్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్.సాల్ రెడ్డి,మరియు వ్యవసాయ సిబ్బంది, ఎంపిడిఓ రాణెమ్మ, గ్రామ పంచాయతీ సెక్రటరీలు,సచివాలయం సిబ్బంది,మండల టిడిపి నాయకులు చంద్రశేఖర్,చిన్న తిమ్మప్ప, అమర్నాథ్,గ్రామ టిడిపి నాయకులు గోపాల్ రెడ్డి,బాబు, సయ్యద్ భాష,గంగన్న తదితరులు పాల్గొన్నారు.


గుండ్రేవుల గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమములో పాల్గొన్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

# నందికొట్కూరు ఉల్లి రైతులకు ఎమ్మెల్యే శుభవార్త

**- రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలి - ప్రజా గ్రీవెన్స్ లో పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త**



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** నియోజవర్గ పరిధిలో ఆరుగాలం శ్రమించి కష్టపడి ఉల్లి సాగు చేసుకున్న రైతులకు నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య శుభవార్త తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన పగిడ్యాలలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు అర్జీల ద్వారా సమస్యలు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉల్లి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన హెక్టార్‌కు రూ. 50,000 వేల రూపాయల ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా అందరికీ వస్తుందని తెలిపారు. గత కొన్ని రోజులుగా రైతులు నంద్యాల జిల్లాకు వర్తించదని ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య ప్రత్యేక చొరవ తీసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచెన్నాయుడు ను కలిసి ప్రతిపాదనలు చేయడంతో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉల్లి అందరికీ వర్తించే విధంగా ఆదేశాలుజారీ చేయడం జరిగిందన్నారు. ఉల్లి సాగు చేసిన రైతులు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి పంట నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే రైతులకు సూచించారు. అంతేకాక రబీ సీజన్లో ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివ రాముడు, ఎంపీడీవో సుమిత్రమ్మ, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సుకు తప్పిన పెను ప్రమాదం

**-40 మంది విద్యార్థులను డ్రైవర్ చాకచక్యంతో కాపాడిన వైనం**

**మిడుతూరు మేజర్ న్యూస్:** మిడుతూరు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్కూల్ బస్సుకు పెను ప్రమాదం తప్పింది. 40 మంది విద్యార్థులతో స్కూల్‌కు విద్యార్థులను సుంకేసుల గ్రామం నుండిబయలుదేరిన బస్సు సుంకేసుల బాటసమీపంలోకి రాగానే, స్టీరింగ్ చెందిన టైర్ ఎండ్ రాడ్డు విరిగిపోవడంతో డ్రైవర్ చాకచక్యంగా తో చెట్టుకు తగిలిఅదుపుతప్పిన స్కూల్ బస్ ను అదుపు చేయడంతో ఒకవిద్యార్థికి స్వల్పగాయం కావడంతోఅయితే మిగతా విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లైంది. బస్సు ఒరిగిన వెంటనే స్థానికులు హుటాహుటిన అక్కడకు చేరుకుని బస్సులో ఉన్న 40 మంది విద్యార్థులను క్షేమంగా కిందకి దించారు. విషయం తెలిసిన తల్లిదండ్రులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. విద్యార్థులు క్షేమంగా బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం తెలిసిన వెంటనే హుటా హుటిన ఎస్ఐ ఓబులేష్ ఏఎస్ఐలు సుబ్బయ్య, హరిప్రసాద్ చేరుకొని బస్సు ప్రమాదం పై తల్లిదండ్రులను,స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నాడు.శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్కూల్ అధినేత బి శివ కిరణ్ డ్రైవర్ను విద్యార్థుల తల్లిదండ్రులను ప్రమాదం జరిగినసంఘటన స్థలాన్ని పర్యవేక్షించారు స్కూల్ విద్యార్థులకుఏమీ కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు స్కూలు యాజమాన్యం కు ఫిట్నెస్ లేకుండా వున్న వాహనాలను బయటికిపంపవద్దని ఎస్సై ఒబులేష్ హెచ్చరించాడు. స్కూల్ యాజమాన్యం అన్ని బస్ ల కు ఫిట్నెస్ సర్టిఫికెట్లు ఉన్నాయని తెలియజేశారు గతంలోనే ఆత్మకూరు ఆర్టీవో బస్సులను పరిష్కరించడం జరిగిందని స్కూల్ యాజమాన్యం వారు తెలిపారు.


వాహనాన్ని పరిశీలిస్తున్న ఎస్సై ఓబులేష్

# శ్రీ కాళికామాత ఆలయంలో చండీ హెూమం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ కాళికామాత దేవాలయంలో శుక్రవారం చండీ హెూమం వైభవంగా జరిగింది. భవాని దీక్షలు స్వీకరించిన భక్తుల ఆధ్వర్యంలో ఒంగోలు నుంచి వచ్చిన వేద పండితుల బృందం వేద మంత్రాల మధ్య చండీ హెూమాన్ని నిర్వహించారు. ఈ చండీ హెూమ కార్యక్రమానికి హాజరైన మాలదారులకు, భక్తులకు శ్రీ కాళికామాత ఆలయ కమిటీ అధ్యక్షులు దుర్గడ్డ రవీంద్ర చారి, సావిత్రమ్మ దంపతులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలికా మాత దేవాలయ అర్చకులు చంద్రశేఖర ఆచారి, అధిక సంఖ్యలో భవాని, అయ్యప్ప, శివ స్వాములు, విశ్వబ్రాహ్మణ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.


చండీ హెూమం నిర్వహిస్తున్న దృశ్యం

# ఉమామహేశ్వరుల ఆలయ అభివృద్ధికి విరాళం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్ః** యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి హైదరాబాద్‌కు చెందిన కోడారి ఉపేందర్ రూ.10116 రూపాయలు విరాళాన్ని అందజేశారు. దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.

